
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 22, జనవరి 2025 16 పేజీలు



8వ పేజీలో...

## గ్రామ సభల్లో ఆందోళనలు

జాబితాలో అర్హుల పేర్లు లేకపోవడంతో గందరగోళం

అధికారుల ఎదుట బైఠాయించి నిరసన

# ఆపరేషన్ కగార్‌తో.. పరేషాన్



మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బలగాలు

మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యులు

ఆంధ్ర, ఒరిస్సా బోర్డర్ ఇంఛార్జి ఒరిస్సా రాష్ట్ర కార్యదర్శి చలపతి, కేంద్ర కమిటీ సభ్యులు బాలన్న (బాలకృష్ణ) మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు, మరో ఇద్దరు ఉన్నట్లు సమాచారం

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

మావోయిస్టులు లేని ఇండియాగా చూస్తాం : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

భద్రతా బలగాలకు అభినందనలు : ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి

## ఛత్తీస్‌గఢ్-ఒరిస్సా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్

## 27 మంది మావోయిస్టులు మృతి

చర్ల : జనవరి 21, (ప్రభాతవార్త) : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టులు పరేషాన్‌లో పడ్డారు. వరుస ఎన్ కౌంటర్లతో సతమతం అవుతున్నారు. 2026 కల్లా మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. అందుకు అనుగుణంగానే దండకారణ్యంతో పాటు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో నిత్యం విస్తృత కూంబింగ్ జరుగుతుంది. ప్రతి రోజూ ఏదో ఓ ప్రాంతంలో ఎదురుకాల్పులు, ఎన్ కౌంటర్ల వార్తలు దేశ వ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ చర్యలు చూస్తుంటే ప్రభుత్వ నిర్దేషిత సమయంలోపే మావోల రహిత సమాజం చూడవచ్చా అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.

**ఛత్తీస్‌గఢ్-ఒరిస్సా సరిహద్దులో భారీ ఎన్ కౌంటర్**

ఛత్తీస్‌గఢ్-ఒరిస్సా సరిహద్దులోని గరియాబంధ్ జిల్లా అటవీ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం నుండి మంగళవారం వరకు మూడురోజులుపాటు భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకరపోరు జరిగింది.

గరియాబంధ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారన్న పక్కా సమాచారం ఛత్తీస్‌గఢ్-ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన డిఆర్జీ కోబ్రా 207 సిఆర్ పిఎఫ్ స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ మావోయిస్టులే లక్ష్యంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టుల స్థావరాన్ని చుట్టుముట్టి కాల్పులకు దిగారు. దీంతో భద్రతా బలగాలపై మావోలు సైతం కాల్పులు జరిపారు. ఇరువురి మధ్య భీకరపోరు సాగింది. కాగా సోమవారం సాయంత్రానికి ఇద్దరు మాహిళా మావోయిస్టులు మృతిచెందగా ఓ జవాన్‌కు

2వ పేజీలో...

# ఎందుకు పెంచి పోషించారు?

పనికిరానివని తెలిశాక కూడా ఎలా భరించారు

నపుంసక పామాయిల్ మొక్కల నష్టం రూ.5కోట్లు

ఇలాంటి నర్సరీలు ఇంకెన్ని ఉన్నాయి

స్ప్రాట్ డ్యామేజీకి రీఎంబర్స్‌మెంట్ ఉండేది

17 నెల్ల వయసొచ్చినవాటికి పరిహారం వస్తుందా

విదేశీ దిగుమతుల్లో ఆ "ఖత్రోచి" ప్రచారం నిజమా ?

కొంపదీసి కొనుగోళ్ళలో లాలూచీ లేదుకదా

ఒక్క మొక్కకూడా రైతుకి ఇవ్వరాదని డిమాండ్లు

ఫెడరేషన్ తదుపరి నిర్ణయాలేమిటో..

సత్తుపల్లి-ప్రభాతవార్త

పూర్వం దేశాన్నీ-కాం గ్రెస్ పార్టీని ఓ కుదుపు కుదిపిన "బోఫోర్స్" కుంభకోణంలో విదేశీ ఆయుధాల కొనుగోళ్లకు మధ్యవర్తిగా వ్యవహరించిన "ఖత్రోచి" పేరు ప్రపంచమంతా మార్మోగిన వ్యవహారం ఈ తరం వారికి తెలియకున్నా చాలామంది మస్తిష్కాల్లో నిక్షిప్తమై ఉంటుంది. సత్తుపల్లి మండలం రేగళ్ళపాడు నర్సరీలో నాశనమైపోయిన 3లక్షల పామాయిల్ మొక్కల అంశానికీ ఖత్రోచీకి లింకేమిటనే సంశయం పాఠకులకు కలుగుతుంది. ఈ లింకుని వ్యాసం చివర్లో వివరిస్తాం. ముందుగా విషయంలోకి వెళదాం.



2వ పేజీలో...



2వ పేజీలో...

# ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పథకాల అమలు నిరంతర ప్రక్రియ

నూతన కార్యక్రమాల లబ్దిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

గ్రామ ,వార్డు సభలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం కార్పొరేషన్/ఖమ్మం రూరల్, జనవరి 21, ప్రభాతవార్త : ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామ/వార్డు సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

# ఆపరేషన్ కగార్‌తో పరేషాన్

(మొదటి పేజీ తరువాయి..)

గాయాలయ్యాయి. గాయపడిన జవాన్ హుటాహుటిన వైద్యా చికిత్సలకు తరలించారు. ఏకదాటిగా జరుగుతున్న కాల్పులతో మంగళవారం నాటికి మరో పద్దెనిమిది చనిపోయారు. ఇప్పటి వరకు ఇరవై మంది మావోయిస్టులు చనిపోయారని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ ఆపరేషన్‌లో వెయ్యి మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి.

**మృతుల్లో ఐదుగురు అగ్రనేతలు**

మృతుల్లో ఐదుగురు అగ్రనేతలు ఉన్నట్లు పోలీసు అధికారులు గుర్తించారు. ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ ఇంచార్జి ఒరిస్సా రాష్ట్ర కార్యదర్శి జైరామ్ అలియాస్ చలపతి కేంద్ర కమిటీ సభ్యుడు బాలన్న ( బాలకృష్ణ ) మనోజ్ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డుతోపాటు మరో ఇద్దరు అగ్రనేతలు ఉన్నట్లు సమాచారం. కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి స్వస్థలం చిత్తూరు జిల్లా కాగా బాలన్నది వరంగల్ జిల్లా. ఎన్ కౌంటర్‌లో మృతిచెందిన వారి వివరాలు పోలీసులు గుర్తింపు పక్రియ పూర్తి అయితే మరింత సమాచారం తెలుస్తుంది. ఇప్పటి వరకు అగ్రనేతల వివరాలను రాయ్ పూర్ రేంజి డిఐజి అమ్రేశ్ వెల్లడించగా ఎన్ కౌంటర్ ఘటనను గరియాబంధ్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఒడిశా రాష్ట్రం నువాపాడ ఎస్పీ రాఘవేంద్ర గుండలా ఒడిషా డిఐజీ నక్సల్స్ ఆపరేషన్ ఆఖిలేశ్వర్ సింగ్ కోబ్రా కమాండెంట్ డిఎస్ కథైట్ పర్యవేక్షిస్తున్నారు.

**మావోయిస్టు లేని ఇండియాగా మారుస్తాం : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా**

2026 కళ్లా మావోయిస్టులను ఎరివేస్తామని మావోయిస్టులే లేని ఇండియాగా చూస్తారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎక్స్ లో ట్వీట్ చేసారు. ఎన్ కౌంటర్ ఘటనపై ఆయన స్పందించారు.

మావోలే లక్ష్యంగా నిరంతరం ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు. సెర్చ్ ఆపరేషన్ లో పాల్గొన్న భద్రతా బలగాలకు అభినందనలు తెలిపారు.

**పోరు ఉధృతం : చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత పక్రియ నిరంతరం కొనసాగుతుందని డబుల్ ఇంజన్ సర్కారుతో 2026 లక్ష్యాన్ని పూర్తిచేస్తామని ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా బలగాలను అభినందనలు తెలుపుతూ మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# ఎందుకు పెంచి పోషించారు ?

(మొదటి పేజీ తరువాయి..)

కోస్టారికా నుంచి దిగుమతయి., జూలై-2023 నెల్లో రేగళ్ళపాడు నర్సరీలో నాటబడిన పామాయిల్ మొక్కలన్నీ జన్యుసామర్ధ్యం లేనివని, ఏకంగా ఆ 3లక్షల కన్‌సైన్‌మెంట్ మొత్తం నపుంసకమని అధికారికంగా తేలిపోయిన ప్రస్తుత పరిస్థితి "తెలంగాణా ఆయిల్‌ఫెడ్" కి లేనిపోని తలనొప్పులు తెచ్చిపెట్టింది. అంతే కాదు రాష్ట్రంలోని తత్తిమా నర్సరీల్లో పెరిగి., పలు ప్రాంతాల రైతుల పొలాల్లో నాటబడిన వాటి భవిష్యత్తుమీదా అనుమానాలు కమ్ముకుంటున్నాయి. ఈ ఉదంతం అనేక అంశాల ప్రస్తావనకు దారి తీస్తున్నది. ఆ రంగంలో అనుభవమున్న అనేకమంది ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేస్తూ చాలా విషయాలను ప్రస్తావిస్తున్నారు. ఆ అంశాలేంటో చర్చించుకుందాం.

**పనికిరానివని తెలిసినా ఎందుకు పెంచారు**

ఈ 3లక్షల కోస్టారికా వెరైటీ కన్‌సెన్‌మెంట్ ని ఇందాక చెప్పుకున్నట్లు 2023-జూలైలో నాటడం మొదలెట్టారు. అవి ఈ రేగళ్ళపాడు నర్సరీలో పెరుగుతున్న క్రమంలో వాటికి 9 మాసాల వయసొచ్చేసరికి., ఈ మొక్కల రూపాన్ని హార్టికల్చర్ అధికారి భారతి తొలిసారిగా గుర్తుపట్టారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆమె ఈ విషయాన్ని తమపైని అధికారులకు పక్కాగా కాగితపూర్వకంగా రిపోర్ట్ చేశారు. "హాఫ్‌టైప్" లక్షణాలపై నిర్మొహమాట నివేదిన అందించారు. అక్రమం బయటపడటానికి ఇది మొదటి దశ. ఆ తదుపరి అటు హార్టికల్చర్-ఇటు ఫెడరేషన్ రెండు విభాగాల్లో అనివార్య కదలికలొచ్చి చర్యలు మొదలెట్టి 3లక్షల్లో ఓ 80వేల చిల్లర అంట్లు సంపూర్ణ నపుంసకమని వాటిని "డిస్ట్రాయ్" చేశారు. ఈ మాట చెప్పడానికి ముందు మొత్తం 3లక్షల్లోంచి ఓ లక్షాఏభైవేలను సెపరేట్ చేసి వాటిని అబ్జర్వేషన్‌లో పెట్టినప్పుడు భాగోతం బయటపడింది. సరే ఇందులోనుంచి 80వేలు ఆఫ్‌టైప్, తత్తిమా 70వేలల్లో 20వేలు కల్లింగ్., మిగిలిన 50వేలు, ప్లస్ ఇంకా ఉండాల్సిన లక్షాఏభైవేలు మొత్తం టోటల్ 2లక్షల 20వేల అంట్లు అన్నీ పనికిమాలినవేనని వాటి వయసు 12 మాసాలు వచ్చేసరికే తేలిపోయింది. మరి అలాంటప్పుడు మొత్తం కన్‌సైన్‌మెంట్‌ని నిలువునా తగలెట్టకా., "ఇంకా చూడండి..మంచిగా నీళ్ళు పోయండి..ఖరీదైన ఎరువులివ్వండి" అంటూ మరింతగా ఆయిల్‌ఫెడ్ నెత్తిన ఆర్థిక భారాన్ని మోపిన "రిటైర్డ్‌సలహాలు" తెచ్చిన చేటుని తెలంగాణా రైతాంగం ఎంతకాలం భరించాలి. ఈ నిర్ణయాలతో ప్రతీ దశలోనూ ప్రయోజనాలు పొందకపోగా, నష్టపోతున్న సమాఖ్యకు శిరోభారం కాదా. సారథులెవ్వరూ



ఒక్కరూపాయి తమ జేబులోంచి ఖర్చు చేయరు. ప్రతీదీ రైతు కష్టమే. ఈ కర్షకశ్వేదాన్ని వృధాచేసే హక్కు వీళ్లకెవరిచ్చారు. ఎన్నాళ్ళు దీన్ని ప్రశ్నించకుండా రైతాంగం ఉంటుంది. ఎక్కడో ఓచోట చెక్ పడాలి కదా. ఈ పనికిమాలిన మొక్కల ప్రస్తుత వయస్సు 17 మాసాలు. వీటిని ఇక రైతులకు ఇవ్వడం కుదరదు. ఆ ప్రయత్నం నిజంగా ఎవరైనా రిటైర్డ్‌సలహాలోళ్ళు చేసిన ఇంకా పాపం మూటగట్టుకున్నట్లే. ఈ పరిస్థితిలో వీటికి ఇంకా ఎరువులు పెట్టి మరింత ఖర్చు కొనసాగిస్తారా లేక మొత్తం కన్‌సైన్‌మెంట్‌ని "డిస్ట్రాయ్" చేస్తారా. ఫెడరేషన్ ముందున్న సవాలిది.

**స్ప్రౌట్ డ్యామేజీకి రిఎంబర్స్‌మెంట్ ఉండేది**

కోస్టారికా దిగుమతులంటే గతంలో 24 క్యారెట్ల బంగారమనే పేరుంది. ఐతే ఇప్పుడు రేగళ్లపాడు నర్సరీలో జన్యులోపాలతో నాశనమైన 3లక్షల అంట్లను తిరిగి ఆ కంపెనీ "రీఎంబర్స్" చేస్తుందని విస్తుత ప్రచారం చేస్తున్నారు. బహుశా అది నిజం కూడా కావచ్చు., ఫెడరేషన్ నష్టం ఆరూపంలో తిరిగి రావచ్చు., రావాలి కూడా. ఐతే ఇక్కడే కొన్ని ధర్మసందేహాలు అనివార్యమౌతున్నాయి. అవేమంటే., పూర్వం "స్ప్రౌట్ డ్యామేజీకి" రిఎంబర్స్‌మెంట్ ఉండేది. ఉదాహరణకు ఇదే కోస్టారికాకి లక్ష మొలకల ఆర్డరిస్తే వాళ్ళు 2శాతం అదనంగా కలిపి ఇండియాకి పంపేవారు. వాటిని ఫెడరేషన్ తమనర్సరీల్లో నాటేదశలో ప్రతీరోజూ అబ్జర్వేషన్‌లో ఉంచి, ఈ మొలకల్లో కనిపించే డ్యామేజీని ఆధారాలతో సహా తిరిగి ఆ కోస్టారికా కంపెనీకి నివేదించేవారు. ఆ తదుపరి కన్‌సైన్‌మెంట్‌లో ఎంతైతే డ్యామేజ్ జరిగిందో వాటిని కలిపి తిరిగి ఇంపోర్ట్ చేయడం జరుగుతుండేది. ఐతే మరి ఇప్పుడు 17నెల్లపాటు మన నర్సరీలో పెరిగిన మొక్కలు (కాదు..కాదు దాదాపు వృక్షాలైపోయిన) ఈ పరిస్థితుల్లో ఆ కంపెనీ రిఎంబర్స్ చేస్తుందా ? ఒకవేళ చేసినా మళ్ళీ వచ్చే స్ప్రౌట్స్‌ని మళ్ళీ ఎలా నమ్మడం ? ఒకవేళ సపోజ్‌ఫర్‌సపోజ్ అవన్నీ తిరిగి ఇండియాకి వస్తే., నర్సరీల్లో మరో 12 మాసాల పాటు పెంచడం తప్పదు కదా. మళ్ళీ అదనపు ఖర్చు. ప్రస్తుతం స్ప్రౌట్స్ రిఎంబర్స్ అయినా మరి మైంటెనెన్స్‌కి పెట్టిన కోట్ల రైతు డబ్బు ఎవరిస్తారు. పైగా ఇప్పటికే మన రాష్ట్రంలో 44లక్షలకు పైగా పామాయిల్ మొక్కల నిల్వలున్నాయంటున్నారు. అంటే రెండేళ్ళకు పైగా వాటిని ఉపయోగించుకోవచ్చు. మళ్ళీ ఇప్పుడు కొత్తగా కోస్టారికా వారు, నాశనమైన ఈ 3లక్షల స్ప్రౌట్స్‌ని తిరిగి మనకు పంపినా అవి మననెత్తిన అదనపు లోడేకదా అనే వాదనలూ లేకపోలేదు.

**ఖత్రోచి ప్రస్తావనకు వివరణ**

ఈ పాయింట్ వాడటానికి ఇంకా సమయమున్నప్పటికీ., అనేక వర్గాలనుంచి వ్యక్తమవుతున్న సందేహాలను కూడా నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రధానంగా హార్టికల్చర్ వారికుంటుంది. అదేమంటే., రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నకాలంలో విదేశాలనుంచి కొనుగోలు చేయబడిన డిఫెన్స్‌వెపన్స్ నాణ్యతమీద ప్రపంచవ్యాప్తదుమారం రేగి., కాంగ్రెస్ ప్రభుత్వాన్నే కూల్చేసింది. ఈ నాణ్యతలేని ఆయుధాల కొనుగోళ్లకు "ఖత్రోచి" అనే వ్యక్తి మీడియేటర్‌గా వ్యవహరించారు. 3లక్షల పామాయిల్ కన్‌సైన్‌మెంట్‌కి ఖత్రోచి కి లింకేమిటంటే., ప్రస్తుత సీడ్‌లింగ్ కొనుగోళ్ళ వ్యవహారాన్ని కూడా గత బిఆర్ఎస్ హయాంలో ఓ ఆంధ్రా వాలా బ్రోకర్‌గా వ్యవహరించినట్లు ధృవపడని వార్తలొస్తున్నాయి.

ఎందుకంటే గతేడాది ఆగష్టు 10 వతేదీన ఇదే రేగళ్లపాడు నర్సరీని "కోస్టారికా ప్రతినిధి" సందర్శించి పరిస్థితిని సమీక్షించిన సందర్భంలోనూ ఆంధ్రా ఖత్రోచి ఈయనవెంట నర్సరీకి వచ్చినట్లు తెలుస్తున్నది. దీన్నిబట్టి చూస్తే విదేశీ కొనుగోళ్ళ వ్యవహారంలో "థర్డ్‌పార్టీ" ప్రమేయం కూడా ఉన్నదా అనే అనుమానాలు బలపడుతున్నాయి.

ఒకవేళ అదే జరిగి ఉంటే., ఏదేని లోపాయికారీ ప్రయోజనాలు తోడుకుని ఉంటే కనుక అంత తేలిగ్గా రీఎంబర్స్‌మెంట్ సాధ్యం కాకపోవచ్చేమో.. ఏమో ఇప్పుడే చెప్పడం సహేతుకం కాదు. ఒకవేళ ఈ అనుమానం రేపొద్దున్న నిజమై దళారీ పాత్రలు., తదనుగుణ అనివార్యం కమీషన్లు వగైరా వగైరా దొర్లిఉంటేమాత్రం ఈ 3లక్షల పనికిమాలిన కనసైన్‌మెంట్ ద్వారా చాలా వ్యవహారాలు వీధినపడటం ఖాయం.



# ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు, న్యూస్, అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు. 4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని, ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు.

ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు, జాబితాలో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు.

ప్రస్తుతం గ్రామ సభలలో పెట్టిన జాబితా, ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ పథకాలు అందుతాయని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ మండల ప్రత్యేక అధికారిణి/జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఏపీఎం శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పివైఎల్ ఐక్యత సభను జయప్రదం చేయండి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

నేడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం లో జరిగే రెండు ప్రగతిశీల యువజన సంఘంల విలీన ఐక్యత సభను జయప్రదం చేయాలని యువతి యువకులను ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, జిల్లా నాయకులు తోటకూరి. సతీష్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సామ్రాజ్యవాద విష సంస్కృతి కి వ్యతిరేకంగా పోరాడుతున్న రెండు సంఘాలు వేర్వేరు నిర్మాణాలు కలిసి ఉండడం వల్ల బలమైన యువజనోద్యమాన్ని నిర్మించలేక పోతున్నామని కాబట్టి రెండు రాష్ట్ర కార్యవర్గలు చర్చించుకుని జనవరి 22 న ఆలేరు లో విలీన ఐక్యత సభ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సభలోకు ముఖ్య వక్తలు గా టి. పి. టి. ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మైసా. శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడేమెక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి. మధు, కే. గోవర్దన్, బండారి. ఐల్లయ్య, జనార్దన్, తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ఈ ఐక్యత సభ కు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:

తెలంగాణా రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణా ప్రభుత్వం ఈ నెల 26 తేదీ నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక కోసం వార్డు సభలు చేపట్టడం జరిగింది. మొదటిరోజు మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డు గడియకట్ట, 2 వార్డు పాత పాల్వంచ, 3 వార్డు నవభారత్, 4 వార్డు సీతారాంపట్నం, 5 వార్డు సబ్ స్టేషన్ ఏరియా, 6 వార్డు వడ్డుగూడెం ప్రాంతాల్లో జరిగిన వార్డు సభల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా



కొత్వాల మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారంటీలను ప్రకటించిందని, వాటిలో ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి పథకాలను నిర్విఘ్నంగా అమలు చేస్తున్నదన్నారు. ఇటీవల రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని కొత్వాల కోరారు. కొత్వాలను సన్మానించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు సభల సందర్భంగా ఆయా ప్రాంతాల మహిళలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొత్వాలను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమీషనర్ సుజాత, మేనేజర్ సత్యనారాయణ, స్వరూపారాణి, రాము, నవీన్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ ఎస్వీఆర్కే ఆచార్యులు, కందుకూరి రాము, దారా చిరంజీవి, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, డిష్ నాగేశ్వరరావు, అజిత్, వజ్జల రాము, మాలోత్ కోటి నాయక్, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.


# అప్రమత్తతే ఆయుధం..

**- గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకండి**

**- సైబర్ నేరాల బారినపడి మోసపోకుండా జిల్లా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి**

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:

మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై అలర్ట్గా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు, హెర్బల్, హెల్త్ కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ మంగళవారం రోజున ఒక ప్రకటనను విడుదల చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని మల్టీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు) మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు. గొలుసుకట్టుగా అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారని హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి స్కీం లలో తొలుత చేరిన తక్కువ మందికి లాభాలు చూపించి, మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు. మనల్ని



నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే మోసగాళ్ల పని అని తెలిపారు. కాబట్టి ఇలాంటి నేరాల పట్ల మొబైల్ ఫోన్లను చూసే మనకు వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఇటువంటి కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని తెలుప్పారు. తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, వెబ్సైట్ ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేయగలిగితే అంత త్వరగా వారు కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు.

# గంజాయి, డ్రగ్స్పై విద్యార్థులకు అవగాహన

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మంగళవారం ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ లో గంజాయి తదితర డ్రగ్ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, ఉమ్మడి ఖమ్మం టీఎస్ఎన్ఏబీ డీఎస్పీ మధు మోహన్ రెడ్డి ముఖ్య అధితులు గా విచ్చేసి స్కూల్ విద్యార్థులు గంజాయి పట్ల జాగ్రత్త వహించాలని, మీ స్నేహితులు లేదా ఎవరైనా గంజాయి కి అలవాటు పడితే సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని చెప్పారు. అలాగే గంజాయికి దూరంగా ఉంటూ మీ



లక్ష్యం కొరకు ఎల్లపుడు ఆలోచిస్తూ చదువు పైన శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ఒక్కసారి గంజాయి తో పట్టు పడితే జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ప్రతి కేసులో ముద్దాయిలకి శిక్ష పడేలా కేసులు పరిశోధన చేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా గంజాయి సప్లై



చేసిన, అమ్మిన లేదా సేవించిన వారిపై నిఘా పెట్టి వారి కదలికలపై పోలీస్ వారి పర్యవేక్షణ ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమానికి 1 టౌన్ సీఐ కరుణాకర్, 3 టౌన్ సీఐ శివ ప్రసాద్, ఎస్సై విజయ, హెడ్ కాన్స్టేబుల్ బుల్లయ్య, పీసీ శంకర్, హెచ్సీ వీరన్నలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి



లక్ష్మీదేవిపల్లి, జనవరి 21 - ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలు చేసే విధి విధానాలు, అర్హులని ఎంపిక చేసినందుకు పారదర్శకంగా చేపట్టాలని బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడతూ... పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియలు అధికారులు నిష్పక్ష పాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. వ్యక్తి గత స్వలాభపేక్షకు పోకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయలో ప్రజలకు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చుటలో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలను ఉంచుకొని పథకాలు అమలు చేయడం ఏంటని...? ప్రశ్నించారు. లబ్ధిదారులకు పథకాలు సమకూరుస్తామని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఓట్లు పొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల గారడి చేస్తుందని విమర్శించారు. దేశ ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన అనేక పథకాలు చిర స్థాయిగా నిలిచిపోతున్నాయని, పేద ప్రజల సంక్షేమ దృష్టిలో ఉంచుకొని పథకాలు అమలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పల్లె స్థాయి నుంచి పట్నం స్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలకు సమకూర్చడంలో బిజెపి పాలన ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ. వినోద్ కుమార్. నరసింహారావు. శివకుమార్. మహాలక్ష్మిలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా.. వార్త ప్రతిక

పాల్వంచ టౌన్, జనవరి 21 - ప్రభాతవార్త:

ప్రస్తుత పోటీ ప్రపంచంలో... మారుతున్న కాలానికి అనుగుణంగా పత్రికా రంగంలో వార్తా జాతీయ దినపత్రిక ఒక సంచలనం సృష్టిస్తోందని, నిరంతరం ప్రజా సమస్యలను అధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తోందని పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్ అన్నారు. వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా సోషల్ మీడియా పరుగులు పెడుతున్న తరుణంలో పత్రికా రంగంలో తనకంటు ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకుందని అన్నారు. నింతరం ప్రజల సమస్యలను బహిర్గతం చేస్తూ ఇటు అధికారులు, అటు ప్రజల మధ్య వారదిగా ఉన్న పక్రతికను ఆయన అభినందించారు. విలేఖరులు రేయిపగలు తేడా లేకుండా నిరంతరం కష్టపడి పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నారని అన్నారు. వాస్తవిక కథనాలను ప్రచురిస్తుందని అన్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఇబ్బందులు, అక్కడ వారికి కావాల్సిన మౌలిక వసతుల గురించి కథనాలుగా ప్రచురించడంతో ఆయా గ్రామాల సమస్యలు అధికారుల దృష్టికి చేరుతున్నాయన్నారు. సమాజంలో పత్రికా రంగానికి ఎంతో విలువ ఉందని అన్నారు. రానున్న రోజుల్లో వార్తా పత్రిక ప్రజలకు, అధికారులకు వారది, సారధిలాగా ఉండాలని, నిత్యం ప్రజా సమస్యలపై వార్తా కథనాలు ఉండాలని అన్నారు.

## గ్రామసభలలో తొలిరేజే అక్కడక్కడ ఉద్రిక్తత

## పథకాలు రాని వారు నిరాశ చెందొద్దు...

తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నాలుగు పథకాల అమలుకోసం చేపట్టిన గ్రామసభల్లో అక్కడక్కడ ఘర్షణ వాతావరణం నెలకొనగా మరి కొన్ని చోట్ల పథకాలు రాని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక గ్రామాల్లో అర్హులైన వారికి పథకాలు వర్తించలేదని, గ్రామ సభల్లో అధికారులపై లబ్ధిదారులు విరుచుకుపడగా మరి కొన్ని



గ్రామాల్లో ఏకపక్షంగా పథకాలు వచ్చాయని లబ్దిదారులు ఆరోపించారు. గొల్లగూడెంలో స్పెషలాఫీసర్ ఎం. చంద్రమౌళి, అన్నారుగూడెంలో ఎండి. తాజుద్దీన్,



కొడవటిమెట్టలో కొండపల్లి శ్రీదేవి, అంబేద్కర్ నగర్లో ట్రాన్స్కో ఏఈ రాయల ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ సభలు జరగ్గా, అన్నారుగూడెంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ ఏ. వనజ పాల్గొన్నారు. రెడ్డిగూడెంలో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొనగా బిల్లుపాడులో గ్రామ సభను గ్రామస్థులు పెద్దగా పట్టించుకోలేదు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి మాట్లాడుతూ పథకాలు రాని వారు నిరాశ చెందవద్దని, ఈ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని, అర్హులై ఉండి పథకాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.




# రామయ్య భూముల రక్షణకు కృషి చేస్తా

**-ఏపీ పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా**

**-ఏపీ రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ శంకర్‌రావు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి భూముల రక్షణకు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డీ.వీ.జీ.శంకర్రావు అన్నారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థం వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పురుషోత్తపట్నం లో భద్రాద్రి రామయ్య కు చెందిన భూముల్లో ఆక్రమణల విషయం పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి



భద్రాద్రి దేవస్థానం అధికారులు ఫిర్యాదు చేస్తే పోలీసులు స్పందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముందుగా రామయ్య దర్శనార్థం వచ్చిన శంకర్రావుకు దేవస్థానం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు తరచూ పురుషోత్తపట్నం లోని రామయ్య భూములు ఆక్రమణలకు గురవుతున్న క్రమంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని విషయాన్ని ప్రస్తావించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన చైర్మన్ ఈ విషయమై పోలీసులు సత్వరమే స్పందించేలా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా నని దేవస్థానం అధికారులకు హామీ ఇచ్చారు.

## జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని వివిధ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, వకృత్వ పోటీలు మంగళవారం నిర్వహించారు. జనవరి 25న జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం విద్యవనరుల కేంద్రం వద్ద విద్యార్థులకు ఈ పోటీలను దుమ్ముగూడెం ఎంఈవో సమ్మయ్య ప్రారంభించారు. సీనియర్, జూనియర్ విభాగంలో వ్యాసరచన, డ్రాయింగ్, వకృత్వ తదితర పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల ఇంచార్జ్ హెచ్.ఎం ఏ.జే ప్రభాకర్, ఉపాధ్యాయులు శ్రీదర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో చదివితే విజయం తథ్యం

**-నర్సాపురం హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




విద్యార్థులకు అంకితభావంతో ప్రణాళికంగా చదివితే తమ లక్ష్యాలను సాధించవచ్చునని నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో ఒక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో 58 రోజులు విద్యార్థులు అంకితభావంతో చదువుకుని 10వ తరగతి పరీక్షల్లో అనూహ్య విజయాలు సాధించవచ్చునని ఆయన అన్నారు. 10వ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని, ఇంటి వద్ద పిల్లలు చదువుకునేందుకు వీలుగా సౌకర్యం కల్పించుకోవాలని, రెండు నెలల పాటు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే పాఠశాలలో కూడా విద్యార్థులకు మేము ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి ప్రగతిని ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నామని తల్లిదండ్రులకు తెలిపారు. నూటికి నూరు శాతం 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుర్రయ్య, స్వామి, చిలకమర్రి శ్రీనివాస్, పి.రమణ, ఎస్.కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## భద్రాచలం పట్టణ సీఐగా బీ.రమేష్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణ సీఐగా బరపాటి రమేష్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు సీఐగా విధులు నిర్వహించిన వై.సంజీవరావు హైద్రాబాద్ నగరానికి బదిలీ కాగా ఆ స్థానంలో రమేష్ బాధ్యతలను చేపట్టారు. విధులు చేరిన సందర్భంగా సీఐ రమేష్ జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ఏఎస్పీ విక్రాంత్ కుమార్‌సింగ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు శాఖ అధికారులు, పలు పార్టీల నాయకులు రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హెల్మెట్ ఆవశ్యకతపై ఎంవీఐ విస్తృత ప్రచారం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ ఆవశ్యకతను ప్రజలకు అందించేందుకు భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య వినూత్న ప్రచారాన్ని ప్రారంభించారు. మంగళవారం కూనవరం రోడ్డులో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన డ్రైవర్లకు హెల్మెట్ ఆవశ్యకతను వినూత్నంగా వివరించారు. బాధ్యత గల పౌరులుగా, తప్పకుండా హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలనే సందేశాన్ని స్పష్టం చేస్తూ, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేస్తున్న వారికి నమస్కారం చేయడం ద్వారా అవగాహన కల్పించడం చాలా మందిని ఆలోచింపజేసింది. "నన్ను ధరించు నిన్ను రక్షిస్తా" అనే సందేశంతో, హెల్మెట్ ధరించడమంటే ప్రాణాల పట్ల బాధ్యతగల మనుగడ అని ప్రజలకు వివరించారు. హెల్మెట్ రిక్వెస్ట్ చేస్తోంది: "నన్ను ధరించి నీ ప్రయాణం సాగించు. నీ ప్రాణాలను కాపాడుతా" అంటూ ప్రజల దృష్టిని ఆకర్షించారు. భద్రాచలం ఆర్టీఏ కార్యాలయంనకు వచ్చే దరఖాస్తుదారులు, డ్రైవర్లకు ఉదాహరణలతో అవగాహన కల్పిస్తున్నట్లు వెంకట పుల్లయ్య తెలిపారు. ప్రతిరోజూ జరిగే రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, హెల్మెట్ ధరించడంలో నిర్లక్ష్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రామసభలు

**పారదర్శ కంగా లబ్ధిదారులు ఎంపిక**

**పథకాల అమలు నిరంతర ప్రక్రియ ఎంపీడీవో జములా రెడ్డి**

*బూర్గంపహాడ్ జనవరి 21 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డు లకొరకు ప్రజాపాలనలో సమగ్ర కుటుంబ సర్వేలు దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఎంపీడీవో జమలా రెడ్డి అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సోంపల్లి , పినపాక పట్టి నగర్, వేపల గడ్డ ,ముసలిమడుగు, కోయగూడెం , తాళ్ల గొమ్మూరు గ్రామాలలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామ సభల ఎంపీడీవో జమలారెడ్డి ,తాసిల్దార్ ముజాహిద్, ఎం ఏ ఓ శంకర్ ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తో నిర్వహించిన ఈ గ్రామ సభలలో ప్రజాపాలన, సమగ్ర కుటుంబ సర్వే లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆధారంగా లబ్ధిదారుల వివరాలను సర్వే చేసి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామసభలలో వారి వివరాలను బహిరంగంగా వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలలో అర్హులు అనర్హులను గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు ,పెద్దలు చర్చించి స్థానిక కార్యదర్శులతో మాట్లాడి అర్హులను ఎంపిక చేయాలని సూచించారు . రేషన్ కార్డు రానివారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసాలలో పేరు నమోదు కానీ వారి వివరాలు కూడా తెలియజేయాలని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియని దశలవారీగా లబ్ధిదారులకు పథకాలు అందుతాయని పేర్కొన్నారు .మండలంలో ఇప్పటివరకు జరిగిన గ్రామ సభలలో మొత్తం 465 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామ సభలలో పంచాయతీ ప్రత్యేక అధికారులు డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్, ఏపీవో విజయలక్ష్మి, టి ఏ లు, కార్యదర్శులు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ డి.వి.జి శంకర్రావు దర్శించుకున్నారు ముందుగా ఎస్టీ కమిషన్ చైర్మన్ ని ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం ఆయన అంతరాలయం లో మూలవిరాటుని దర్శించుకొని ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి అంతరాలయములోని లక్ష్మీ అమ్మవారి ఆలయ సన్నిధిలో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు ఆశీర్వచనం అందజేశారు.

# అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు :కలెక్టర్ జితేష్ వి పాటిల్

## పథకాల జాబితాలో పేరు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు

చంద్రుగొండ ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తామని ఎవరైనా బినామీలు మీ వద్దకు వచ్చి డబ్బులు అడిగితే అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం లబ్ధిదారుల జాబితాను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, పదకాల లబ్ధిదారుల జాబితాను గ్రామసభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా కొంతమంది గ్రామస్తులు తమ పేరు జాబితాలో రాలేదని ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న మాకు ఎందుకు పథకాలు వర్తింపజేయడం లేదని అడిగారు. వెంటనే స్పందించిన కలెక్టర్ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అధికారులు కూడా వెరిఫికేషన్ చేసి అర్హత ఉంటే వెంటనే వర్తింపజేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గతంలో మీ సేవలో ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకునేవారని ఆ దరఖాస్తులు ప్రభుత్వం వద్ద ఉండటం ద్వారా ఎవరు లబ్ధిదారులో ఎవరు లబ్ధిదారులు కాదో అనే విషయం తెలియక ఎంతోమంది తమ పనులు మానేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగే వారని. అలాంటి ఇబ్బందులు ప్రజలు పొడొద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా అందరి వద్ద దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. స్వీకరించిన దరఖాస్తుల్లో లబ్ధిదారుల పేర్లను గ్రామసభ సాక్షిగా బహిర్గతం చేయడం జరుగుతుందని. ఇలా చేయడం వల్ల అసలైన లబ్ధిదారులు ఎంపిక సులువుగా జరుగుతుందన్నారు. అలాగే అర్హత ఉండి కూడా పేరు రానివారు మరల ఈ గ్రామ సభ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే రైతు భరోసా రైతులు వ్యవసాయం చేసే భూములను మాత్రమే పరిగణంలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కమర్షియల్ గా వినియోగిస్తున్న భూములకు రైతు భరోసా వర్తించదన్నారు. ఒకవేళ రైతులు తిరిగి అదే భూముల్లో వ్యవసాయం కొనసాగిస్తే అలాంటి వారికి కూడా రైతు భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డి ఆర్ డి ఏ విద్య చందన, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నల్లమోతు రమణ, సుంద్రు విజయ్, నల్లమోతు రఘుపతిరావు, నల్లమోతు వేణు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## అదనపు కలెక్టర్ విద్యా చందన

చంద్రుగొండ ప్రభాతవార్త



పాఠశాలల్లో, ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఉంటున్న విద్యార్థుల పట్ల నిర్లక్షయం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డిఆర్డిఏ విద్యా చందన సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డిఆర్డిఏ విద్యా చందన, స్థానిక ఎంపీడీవో బయ్యారపు అశోక్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడే మధ్యాహ్నం భోజనం తింటున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి



భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు విద్యార్థులతో కలిసి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పాఠశాలలో ఉపాధ్యాయుల తీరు ఎలా ఉంది ఉపాధ్యాయులు తమకు విద్యను ఎలా బోధిస్తున్నారు. మీకు ఎలాంటి వసతులు కల్పిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కూడా తమకు భోజనంతోపాటు ఉపాధ్యాయులు మంచిగా చూసుకుంటున్నారని మాకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. పాఠశాలలో కోతులు బెడద ఎక్కువగా ఉందన్నారు. ముఖ్యంగా కిటికీలకు జాలీలు లేకపోవడంతో కోతులు క్లాస్ రూమ్ లోకి భోజనశాలలోకి వచ్చి ఆహారం తినే సమయంలో మీదకు వస్తున్నాయని వీటి ద్వారా మాకు గాయాలు కూడా అవుతున్నట్లు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని రెసిడెన్సి కస్తూర్బా గాంధీ బాలికలను సందర్శించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సందర్శించడం జరిగిందన్నారు. అందులో భాగంగా పాఠశాలలోని వంటగదిని, బియ్యం, కూరగాయలను, పాఠశాల పరిసరాలను పరిశీలించడం జరిగిందన్నారు. పాఠశాల గదులుకున్న కిటికీలకు జాలీలు లేకపోవడంతో కోతులు బెడద అధికంగా ఉందన్నారు. దీనిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానన్నారు. అలాగే పాఠశాలలో అక్కడక్కడ కొద్దిగా సిమెంట్ తో కూడిన మరమ్మత్తులు ఉన్నాయని. వాటిని కూడా కలెక్టర్ దృష్టి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యేలా చేస్తానన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఇక్కడున్న సిబ్బందిదే అన్నారు. అలాగే విద్యార్థుల పట్ల ఎవరైనా నిర్లక్షయం వహించిన అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి ఎంపీడీవో బయ్యారపు అశోక్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కవితా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉపాధ్యాయులు బకాయి వేతనాలు చెల్లించాలి

ఆళ్లపల్లి జనవరి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బకాయి వేతనాలు చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు అన్నారు. మంగళవారం అనంతోగు కేజీబీవీ పాఠశాలలో టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ భోజ్యా ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ కేజీబీవీ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన సుమా రా ఐదు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారన్నారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏ పరిధిలోగల ఆసనం హైస్కూల్లో పనిచేస్తున్న సి ఆర్ టి లకు రావాల్సిన సుమారు నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయులు సి ఆర్ టి లు బకాయి వేతనాలు ఆగిపోవడంతో కుటుంబ పోషణకు అనేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అది పరిగణంలోకి తీసుకోవటం లేదని తక్షణమే పరిగణంలోకి తీసుకొని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మొదటి పి ఆర్సీ కమిషన్ ఇచ్చిన సిఫార్సు మేరకు కనీసం వేతనం చెల్లించడం లేదని ఉద్యోగ భద్రత కూడా లేదని దీనతో పాటుగా వైద్య లేదని వారు అన్నారు. ఉన్న సెలవులు వినియోగించుకోవాలన్న ఎన్నో ఆంక్షలు ఉన్న తట్టుకొని పనిచేసినప్పటికీ సకాలంలో వేతనాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులకు సిఆర్ టీలకు రావాల్సిన బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో శైలజ భాగ్యశ్రీ అనిత సంధ్య సుధా స్వర్ణ రమాదేవి రాజా రమణి మాధవి నస్రిన్ కవిత సరోజినీ రజిని తదితరులు పాల్గొన్నారు




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# గ్రామ సభల్లో గందరగోళం

## అర్హులైన వారి పేర్లు లేవంటూ అధికారులపై ఆగ్రహం



జూలూరుపాడు, జనవరి 21 - ప్రభాతవార్త:

మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన గ్రామసభలు గందరగోళంగా మారాయి చింతల్ తండా గురవాగుతాండ సాయిరాం తండా గాంధీనగర్ అనంతరం శంభుని గూడెం నల్లబండబోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలు నిర్వహించారు గ్రామ సభలో అధికారులు ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ప్రకటించారు దీంతో పలువురు లబ్ధిదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు అర్హులైన తమ పేర్లు జాబితాలో ఎందుకు రాలేదని అధికారులను నిలదీశార అనర్హులకు పథకాలు మంజూరు చేశారని అర్హులైన వారి కి రిక్త హస్తాన్ని చూపించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు దీంతో గ్రామ సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది జాబితాలో పేర్లు రానివారు దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన వారిని దరఖాస్తులు పరిశీలించి జాబితాలో చేరుస్తామని అధికారులు చెప్పడంతో సర్దుమనిగింది కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు మంజూరి అవుతాయని ఆశతో గ్రామ సభలకు వచ్చిన పలువురు నిరుపేదలు నిరుత్సాహంతో వెనుతిరిగి వెళ్లారు

# వసతి గృహాలను ఆకస్మిక తనికి నిర్వహించిన న్యాయమూర్తి జి.భానుమతి





కొత్తగూడెం లీగల్, జనవరి 21 - ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం కొత్తగూడెంలోని నాలుగు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కళాశాల బాలికల వసతిగృహము ఏ పవర్ హౌస్ బస్తీ, పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ ఏ పవర్ హౌస్ బస్తి, సింగరేణి ఉమెన్స్ కాలేజీ ఎదురుగా ఉన్న బీసీ బాలికల వసతి గృహము, ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహములను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్బంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహర మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. ఈ నాలుగు హాస్టల్స్ లలో ఆహారపు మెనును, సమయపాలన పాటించని సిబ్బంది పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. న్యాయమూర్తి తో పాటు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు తనిఖీ లో పాల్గొన్నారు.

# స్పష్టత లేని ఇందిరమ్మ సభలు

### -ప్రశ్నిస్తే మైకు కట్ చేయడం సిగ్గుమాలిన చర్య
### - అధికారుల వైఖరిపై ధర్నా చేసిన సిపిఎం నాయకులు
### - అధికారుల తీరుపై మండిపడ్డ సీపీఎం నేత భూక్యా రమేష్.

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

నేటి నుండి ప్రారంభమైన ఇందిరమ్మ సభలు కొత్తగూడెం పట్టణంలో ఒకటో వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని దరఖాస్తుదారులకు జాబుతారీతనంగా రసీదులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతున్న సందర్భంలో సమాధానం చెప్పలేక అధికారులు పోలీసులు ఏకమై మాట్లాడుతున్న మైకు కరెంటు ఆఫ్ చేసి సిగ్గుమాలిన చర్యకు దిగజారి పోవడం నేడు ఇందిరమ్మ సభలు కనబడిందనీ భూక్య రమేష్ అధికారులను ప్రభుత్వాన్ని విమర్శించారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ సభలలో ప్రజల్ని మాట్లాడించకపోవడంపై సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ సందర్భంగా భూక్యా రమేష్ ఆ సభలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని ,అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ ఇండ్లు మంజూరు అయ్యాయని ,అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని, రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని, పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని, అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటికి



సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని భూక్య రమేష్ విమర్శించారు.

- తహసీల్దార్ వివరణ...

ఈ సందర్భంగా ఎమ్మార్వో, త్రీటౌన్ సీఐ అక్కడికి చేరుకొని సభ వద్దకు చేరుకొని గందరగోళాన్ని సద్దుమణిగేలా చేసి ప్రజల సమస్యలపై స్పష్టత ఇవ్వాలని సిపిఎం నేతలు నిలదీశారు ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గతంలో వచ్చిన వారందరికీ తప్పకుండా కేటాయిస్తామని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు చేపించి న్యాయం చేస్తామని రేషన్ కార్డులు అందరికీ అందేలా చేస్తామని హామీ ఇవ్వడంతో అక్కడి ధర్నాలు విరమించడం జరిగింది. సిపిఎం నాయకులు, మాడుగుల ప్రభాకర్ ,జ్యోతి, బన్సీలాల్ కుమార్ రమణ పాల్గొన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ఐఎల్పీఏ క్యాలెండర్ ఆవిష్కరణ



*కొత్తగూడెం లీగల్, జనవరి 21 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐఎల్‌పీఏ) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఐఎల్పిఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్, సీనియర్ న్యాయవాదులు జనపరెడ్డి గోపికృష్ణ, పుప్పాల గోపీనాథ్, వి. నాగేశ్వరరావు, దంతాల ఆనంద్ ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ లక్ష్యాలు, న్యాయ వృత్తిలో ప్రామాణికతను పెంపొందించడమే కాకుండా, న్యాయవాదుల హక్కులను కాపాడుతూ వారి సమస్యలకు పరిష్కారం చూపించడం, అలాగే సామాజిక న్యాయం కోసం పాటుపడటమే అని తెలిపారు. ఐఎల్పిఏ ఒక శక్తివంతమైన వేదికగా నిలిచి, న్యాయవాదుల ఐకమత్యం, వృత్తిపరమైన విలువల పరిరక్షణ, సామాన్య ప్రజలకు న్యాయసేవలు మరింత అందుబాటులో ఉండేలా చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం న్యాయవాదుల ఐకమత్యానికి ప్రతీకగా నిలిచింది. వక్తలు ఐఎల్పిఏ విశ్వసించిన సిద్ధాంతాలు, మహాత్మా పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహానుభావుల సమానత్వ దృక్పథానికి అనుగుణంగా పనిచేయడం పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలమల బాలకృష్ణ, టీ. ఉమా మహేష్, జనరల్ సెక్రటరీ కంపెల్లి ఉమా మహేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ కీర్తి కార్తీక్, నవీన్, కోతగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు మరపాక రమేష్ కుమార్, వడ్లకొండ హరీ ప్రసాద్, యాస యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పాలిటెక్నిక్ క్రీడా పోటీలు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 21 - ప్రభాతవార్త:*



గవర్నమెంట్ పాలిటెక్నిక్, కొత్తగూడెంలో జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడలు, ఆటల నిర్వహించనున్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఈ పోటీలు జరుగుతాయని కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని వివిధ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ క్రీడా ప్రతిభను మరియు జట్టు భావనను ప్రదర్శించనున్నారు. విద్యార్థులలో శారీరక దృఢ త్వాన్ని, స్నేహపూర్వకత మరియు ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించడంలో తోడ్పడుతుందని అన్నారు. తొలిరోజు ఉదయం 9:30 గంటలకు విశిష్ట అతిథులు ప్రారంభ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు క్రీడలు,మరియు వ్యక్తిగత ఈవెంట్లు నిర్వహించబడతాయని, విజేతలకు బహుమతి ప్రధానం, ప్రశంసా పత్రాలు 23న జరిగే ముగింపు కార్యక్రమములో విశిష్ట అతిథుల ద్వారా అందజేయడం జరుగుతుందని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బండి శ్రీనివాస్ గారు తెలియ జేశారు

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

*చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త*

మండలంలో అక్రమంగా సాగుతున్న గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు చేపట్టారు. జీడిగడ్డతండాలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అక్రమంగా నిల్వ చేసిన పది లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకొని 1100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అనంతరం ఇందుకు బాధ్యులైన మోహన్, సరిత అనే ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్‌రెడ్డి తెలిపారు.

## జమాతే ఇస్లామి హింద్ ఆర్థిక సహాయం



*రుద్రంపూర్, జనవరి 21 - ప్రభాతవార్త:*

కొత్త గూడెం మండలంలోని రామవరం టూ ఇంక్లైన్ ఏరియాకు చెందిన బాలిక సారియా ప్రమాదవశాత్తు వేడి నీటిలో పడి తీవ్రంగా గాయపడింది. చిన్నారికి వైద్యం ఖర్చుల కోసం రుద్రంపూర్ జమాతే ఇస్లామి సభ్యులు 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ... "కష్టాల్లో ఉన్న సాటి మనిషికి సహాయం చేయడమే నిజమైన దైవభక్తి" అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అని, కులమతాలకు అతీతంగా జమాతే ఇస్లామి హింద్ విద్యా, వైద్యం కోసం సహాయం అందజేస్తుంది అని తెలిపారు. నిరుపేద కుటుంబానికి దాతలు ఎవరైనా వైద్యం కోసం సహాయం చేయాలని అనుకుంటే సంస్థ సభ్యులను సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సేవా విభాగం కార్యదర్శి రహీం, సభ్యులు అబ్దుల్ నజీర్, హఫీజ్, రబ్బానీ, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌సీపీఎస్ఈయూ క్యాలెండర్ ఆవిష్కరణ

*పాల్వంచ టౌన్, జనవరి 21 - ప్రభాతవార్త:*

భద్రాద్రి జిల్లా టీఎస్‌సీపీఎస్ఈయూ టేబుల్ క్యాలెండర్‌ని భద్రాద్రి



జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపీఎస్)ని వ్యతిరేకిస్తూ మార్చిలో రాష్ట్రస్థాయి ధర్నాక్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం యూనియన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సీపీఎస్ యూనియన్ ముఖ్య భాద్యులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ... యూపీఎస్‌కి వ్యతిరేకంగా గత 8 సంవత్సరాలుగా తమ యూనియన్ చేసిన ఉద్యమాన్ని, సాధించిన గ్రాట్యూటీని ఫ్యామిలీ పేషెంట్ ని గురించి వివరించడం జరిగింది. అలాగే రాబోయే ఏప్రిల్ 1 నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న యూపీఎస్‌ని వ్యతిరేకిస్తూ టి ఎస్ సి పి ఎస్ సి యు ఆధ్వర్యంలో హైదరాబాదులో రాష్ట్రవ్యాప్త ధర్నా నిర్వహించబోతున్నట్టుగా దానికి సన్నాకంగా చేసే కార్యక్రమాల గురించి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.

## ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

*కొత్తగూడెం టౌన్, జనవరి 21 - ప్రభాతవార్త:*







స్థానిక భజనమందిర్ రోడ్ నందు గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు కేఏటీ ఒలింపియాడ్ లో మంచి ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. సోమవారం వెల్లడించిన ఫలితాలలో పాఠశాలకి చెందిన 31 మంది విద్యార్థులు కాష్ ప్రైజ్ తో పాటు, బంగారు పతకాలు, ప్రశంసపత్రాలు గెల్చుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ వి. యస్. ఎన్ మూర్తి తెలిపారు. 8వ తరగతికి చెందిన నక్క మెహల్ 2000 రూపాయల కాష్ ప్రైజ్, 6వ తరగతికి చెందిన హర్ష ఉదయ రామ్, అలియాకు 1000 కాష్ ప్రైజ్ గెలిచారు. వీరితో పాటు 28 మంది విద్యార్థులు బంగారు పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను, వారి తలితండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం జయప్రకాష్, కోఆర్డినేటర్ వెంకట్, డీన్ రామకృష్ణ, సీ ఇంచార్జి హరి కృష్ణ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## అవార్డును అందుకున్న కొచ్చర్ల



*కొత్తగూడెం టౌన్, జనవరి 21 - ప్రభాతవార్త:*

వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ, తెలుగు అసోసియేషన్ అఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డు, తానా నేత్రుత్వంలో ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా విజయవాడలోని శ్రీ శ్రీ కళావేదిక సంయుక్తంలో నిర్వహించిన తెలుగు కీర్తి అవార్డ్స్ కార్యక్రమంలో కొత్తగూడెం వాస్తవ్యులు శ్రీవిద్యా ఉపాసకులు, ఆధ్యాత్మిక గురువు డాక్టర్ కొచర్ల సురేష్ కుమార్ కి ఆధ్యాత్మిక సేవ విభాగంలో జాతీయ ప్రతిభ పురస్కారం అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ప్రధానన్యామూర్తి, రాజమండ్రి జిల్లా ఎస్పీ, ఢిల్లీ దూరదర్శిన్ డైరెక్టర్, ప్రసిద్ధ కవి పద్మవిభూషణ్ బోయి భీమన్న సతిమణి హైమావతి, వివిధ రాష్ట్రాల ప్రముఖ కవులు న్యాయమూర్తులు, వైద్యులు, విద్యావేత్తలు రచయితలు ప్రభుత్వ అధికారులు పలువురు పాల్గొన్నారు

# రావినూతల సహకార సంఘము నుండి యూరియా అక్రమ విక్రయాలు

## ఆళ్లపాడు రైతులకు అందని యూరియా . సంఘం కార్యాలయం ముందు ధర్నా చేసిన అన్నదాతలు

బోనకల్. ప్రభాతవార్త,





,సహకార సంఘం నుండి రైతులకు అందించాల్సిన యూరియాను చైర్మన్ సీఈఓ కలిసి అక్రమంగా ఇతర ప్రాంత రైతులకు విక్రయిస్తున్నట్లు ఆళ్లపాడు గ్రామానికి చెందిన సహకార సంఘం డైరెక్టర్లు రైతులు ఆరోపించారు గత నాలుగు రోజులుగా యూరియా కావాలని కార్యాలయం చుట్టూ తిరిగిన కొద్ది మందికి ఇచ్చిన రావినూతల సహకార సంఘం సీఈఓ రాంబాబు ఎక్కువ మొత్తంలో చైర్మన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన రైతులకు రావినూతలకు చెందిన రైతుల పేర్లతో భారీ ఎత్తున అన్ని సొమ్ము చేసుకొనట్లు సహకార సంఘం డైరెక్టర్లు తోటకూర వెంకటేశ్వరరావు సెనకేసి వెంకయ్య మరియు వెంకటరావు కాంగ్రెస్ నాయకులు పారా వెంకట మోహన్ రావు మంద రామారావు తదితరులు ఆరోపించారు మంగళవారం సుమారు 20 మంది రైతులు రావినూతల సహకార సంఘం కార్యాలయానికి వచ్చి చైర్మన్ మైనాన్ని నారాయణ కార్యాలయానికి రావాలని ఫోన్ చేస్తే ఆయన నేను రానని చెప్పాడు దీంతో ఆగ్రహించిన రైతులు సీఈఓ రాంబాబు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఆలపాడు రైతులకు యూరియా అందించకుండా వేరే రైతులకు అక్రమంగా అమ్ముతున్నారని సీఈఓ ను నిలదీశారు దీంతో గంటపాటు కార్యాలయంలో గందరగోళం ఏర్పడింది సీఈవో పొంతనలేని సమాధానాలు చెప్పటంతో పాటు అక్రమంగా విక్రయించిన వివరాలను చూపించాలని పట్టుబట్టిన చూపించలేదు దీంతో రైతులు డైరెక్టర్లు కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు ఈ సందర్భంగా పారా వెంకట మోహన్ రావు మాట్లాడుతూ కావాలని ఆలపాడు రైతులను యూరియా అందకుండా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని రైతులు సమాచారం కోసం ఫోన్ చేసిన స్పందించడం లేదని ఆరోపించారు చైర్మన్ కు రైతులు వస్తున్నావ్ యూరియా గురించి మాట్లాడాలని చెప్పిన నేను రానని తెగే చెప్పటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మైనే నారాయణ సభ్యులతో మాట్లాడటం గాని సమావేశాలు నిర్వహించడం కానీ చేయటం లేదని ఇచ్చిని పదవిని దుర్యోధన చేస్తూ సహకార సంఘాన్ని గాలికి వదిలేసాడని విమర్శించాడు నారాయణ ఆహారంపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపాడు సీఈఓ రాంబాబు ఒక పార్టీ ఎత్తుగా ఎవరిస్తున్నాడని గతంలో మొక్కజొన్నలు కొనుగోలు విషయంలో కూడా ఒక రాజకీయ పార్టీకి అనుకూలమైన వారికే అవకాశం ఇచ్చి మిగిలిన వారిని ఇబ్బందులు చేసిన అనుభవం ఉందని రాంబాబును ఇక్కడ నుంచి ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేశాడు సాగర్ నీరు ఒకటి రెండు రోజుల్లో బంద్ అయ్యే సమయంలో రైతులందరూ తమ మొక్కజొన్న పొలాలకు నీళ్ల పెట్టుకొని యూరియా సల్లుకొనేందుకు యూరియా కోసం ఎదురుచూస్తున్న తరుణంలో రావినూతల సంఘం చైర్మన్ సీఈఓ రైతుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు ..... ముగ్గురు డైరెక్టర్ల రాజీనామా .. రావినూతల సహకార సంఘం చైర్మన్ మైనే నారాయణ సీఈఓ రాంబాబు వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆలపాడు గ్రామానికి చెందిన సహకార సంఘం ముగ్గురు డైరెక్టర్లు తోటకూర వెంకటేశ్వరరావు చెన్నకేశ పెద్ద వెంకయ్య మరియు వెంకటరావులు తమ డైరెక్టర్ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు మైనే నారాయణ సిఈఓ రాంబాబులు కుమ్మక్కై యూరియాను అక్రమంగా ఆంధ్ర రైతులకు విక్రయిస్తున్నారని ఆరోపించారు చైర్మన్ సీఈవో తనకు ఏమాత్రం సహకరించటం లేదని సమావేశాలు నిర్వహించడం లేదని ఆరోపించారు వారిద్దరి వ్యవహార శైలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద రామారావు బుంగ నరేష్ షేక్ పెంటు సాహెబ్ రైతులు మరియు ధనమూర్తి వేరంకి వ తిరపతి మరియు ప్రసాద్ మల్లాది లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆత్మీయ భరోసాలో కానరాని అర్హులు

## మధిర మండలంలో తొలిరోజు గ్రామ సభలు

మధిర జనవరి 21 ప్రభాతవార్త





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయ తలపెట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించిన గ్రామసభల్లో అక్కడక్కడ నిరసనలు వ్యక్తం అయ్యాయి. మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభ లో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న లబ్ధిదారుల పేర్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నివేదికలో గల్లంతు కావడంతో పెద్ద ఎత్తున మహిళలు నిర్వాహక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పలు గ్రామాలలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాల కు సంబంధించి లబ్ధిదారుల నివేదికల్లో సర్వే చేసిన విధంగా నమోదులు రాకపోవడంతో గ్రామస్తులు రాజకీయ పార్టీల సభ్యులు అధికారులను ప్రశ్నించారు. దీంతో ప్రస్తుతం గ్రామాల వారిగా అర్హులైన లబ్ధిదారుల ను ప్రజా పాలన కులగణన సర్వేల ఆధారంగా నివేదికను తయారు చేయడం జరిగిందని, ఈ లిస్టులలో పేర్లు రానివారు కొత్తగా దరఖాస్తు చేసుకుంటే తిరిగి సర్వే నిర్వహించి అర్హుల ను ఎంపిక చేయడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. మండల పరిధిలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి శ్రీనివాస్ లతోపాటు గ్రామ పంచాయతీల పరిధిలో ప్రత్యేక అధికారులు కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీల సభ్యులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు వార్డులలో నిర్వహించిన గ్రామసభల్లో ఆయా వార్డుల కౌన్సిలర్ల తో కలిసి గ్రామసభలు నిర్వహించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఇంటి స్థలాలు కలిగిన వారు 1622 మంది, ఇంటి స్థలాలు లేని వారు 887 ఉంది, రేషన్ కార్డు లబ్ధిదారులు 3410, ఆత్మీయ భరోసా 1553 మంది ని గుర్తించడం జరిగిందని తాసిల్దార్ రాళ్ళబండి రాంబాబు తెలిపారు. కాగా తొలి రోజు రైతు భరోసా కోసం 22 మంది ఆత్మీయ భరోసా కోసం 313 మంది రేషన్ కార్డుల కోసం 519 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం 387 మంది కొత్తగా దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు. తొలి రోజు సభలు జరిగిన గ్రామాలు ఇవే; నిదానపురం, కాజీపురం, నక్కల గరుబు, మునగాల, నాగవరప్పాడు, అల్లినగరం, బయ్యారం, వెంకటాపురం, చిలుకూరు, తొండల గోపవరం, దేశినేనిపాలెం, ఇల్లూరు, మల్లారం రామచంద్రపురం గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. అలాగే మున్సిపాలిటీలో 8,9, 11,13, 10,12,14,19వార్డుల్లో గ్రామసభలు నిర్వహించారు.

## గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపికల పై ప్రజల నిరసన

బోనకల్, ప్రభాతవార్త :

మండలంలోని బ్రాహ్మణపల్లి, లక్ష్మీపురం, జానకీపురం, గార్లపాడు, రామాపురం, పెద్దబీరవల్లి, చిన్నబీరపల్లి, రాయనపేట గ్రామాల్లో మంగళవారం గ్రామసభలను నిర్వహించారు. గార్లపాడు, జానకీపురం, బ్రాహ్మణపల్లి గ్రామసభలల్లో డీపీవో ఆశాలత పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు తీసుకుంటామని, పథకాలకు లబ్ది చేకూర్చే నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా బ్రాహ్మణపల్లి, లక్ష్మీపురం గ్రామసభల్లో పథకాల ఎంపికలకు అర్హులైనా తమ పేర్లు జాబితాలో ఎందుకు లేవని ప్రశ్నించారు. అధికారులు మరలా వారి నుంచి కొత్తగా దరఖాస్తులు తీసుకొని గ్రామసభలను ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి విజయభాస్కరరెడ్డి, తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో ఆర్. రమాదేవి పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## కోతల నడుమ అరకొర లబ్దిదారుల జాబితా గ్రామ సభలు తీరుపై సీపీఎం మండిపాటు



చింతకాని జనవరి 21 ప్రభాత వార్త....

అర్హులకే పెద్దపీట వేస్తున్నామని ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభల్లో జాబితా చూస్తే, అనర్హులకే పెద్దపీట వేసినట్లు స్పష్టం అవుతుందని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల రావు విమర్శించారు. చింతకాని మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో గ్రామ సభల్లో ప్రజలు చేసిన ఆందోళనతో సర్కారు తీరు అర్థం అవుతుందన్నారు. షరతుల నడుమ కొందరికే పథకాలు అందేలా జాబితా ఉందనీ దుయ్యబట్టారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ఉపాధి హామీ నిభందనలు తొలగించి అర్హులైన వారికి రూ.12వేలు అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికపై కసరత్తు లేకుండానే అధికార పార్టీ నాయకుల సూచించిన జాబితాకే మొగ్గ చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ పథకాలు అందించకుంటే సీపీఎం పార్టీ పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు కొనసాగించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలకి గ్యారంటీ లేని పథకాలతో ప్రజలకి ఎలాంటి భరోసా ఇవ్వలనుకొన్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రచబంటి రాము, మండల సీనియర్ నాయకులు వత్సవాయి జానికిరాములు, మండల కమిటీ సభ్యులు నన్నక కృష్ణమూర్తి, దేశబోయిన ఉపేందర్, గడ్డం కోటేశ్వర రావు పాల్గొన్నారు.

## పేరుకేనా గ్రామసభలు అనర్హులకేనా పథకాలు.సిపిఐ

బోనకల్: ప్రభాతవార్త,,



పేరుకేనా గ్రామసభలని, అనర్హులకేనా వథకాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ అధికారులను ప్రశ్నించారు. మండలంలోని మంగళవారం రాయన్నపేట, బ్రాహ్మణపల్లిలలో నిర్వహించిన గ్రామసభలలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి పాల్గొని మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అనర్హులకే అధికారులు పెద్దపీఠ వేశారని ఆరోపించారు. అన్ని పథకాలలో అర్హుతా జాబితా సక్రమంగా జరగలేదని, అనర్హుల జాబితానే చదివి వినిపించారని గ్రామస్థులతో కలిసి ఆయన అధికారులను ప్రశ్నించారు. అధికారులు ప్రకటించిన జాబితాను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కమిటీలు గ్రామ కాంగ్రెస్ కమిటీల వ్యవహరించాయని నిజమైన అర్హులను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు సరైన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. గ్రామసభను సిపిఐ గ్రామ శాఖ పక్షాన బహిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వల్లెబోయిన జానయ్య, శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్, మండల నాయకులు బొమ్మినేని నాగేశ్వరరావు, పారుపల్లి నరసింహారావు, వల్లెబోయిన వీరభద్రం, గుడిద కృష్ణ, గుడిద నాగేశ్వరరావు, వంగాల శివపార్వతి, మడుపల్లి వెంకటేశ్వర్లు, చావా గోపాలకృష్ణ, మరీచు ఈశ్వరమ్మ, తోటపల్లి సునీత, చాట్ల భూలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.
+

# గ్రామసభల్లో ఆందోళనలు

- జాబితాలో అర్హుల పేర్లు లేకపోవడంతో గందరగోళం
- అధికారుల ఎదుట బైఠాయించి నిరసన తెలిపిన ప్రజలు
- నిరంతరం ప్రక్రియ అని సర్దిచెప్తున్న అధికారులు
- ఎన్నిసార్లు ధరఖాస్తు చేసుకున్నా తమ పేర్లు రావడం లేదని ఆవేదన
- నియోజకవర్గ వ్యాప్తంగా ప్రారంభమైన గ్రామసభలు

కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:





"మా పేరు మీద ఎలాంటి భూమి కానీ, ఎలాంటి స్థిరాస్తులు, చరాస్తులు కూడా లేవు... తామంతా కూలీ పనులు చేసుకొని జీవించే వారు.. ఖచ్చితంగా ఇందిరమ్మ రాజ్యంలో తమకు ఇందిరమ్మ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు వస్తాయని ఆశపడ్డారు... అర్హుల జాబితాలో ఖచ్చితంగా తమను ఎంపిక చేస్తారని నమ్మకంతో ఉన్న వారికి ఒక్కసారిగా చుక్కెదురైంది.." ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకానున్న నాలుగు సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలను ప్రభుత్వం మంగళవారం నుంచి నిర్వహిస్తోంది. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని ఆయా పంచాయతీల్లో, మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో షెడ్యూల్ ప్రకారం గ్రామసభలను అధికారులు ప్రారంభించారు... అయితే అధికారులు సమావేశంలో ప్రసంగించిన తర్వాత లబ్ధిదారుల జాబితాను చదువుతుండగా అర్హులైన వారి పేర్లు లేవని, అనర్హుల పేర్లు వచ్చాయంటూ ప్రజలు ఒక్కసారిగా ఆందోళన బాట పట్టారు. చాలా వరకు అన్ని చోట్ల జరిగిన గ్రామసభల్లో ఇదే తంతు కొనసాగింది. అసలైన అర్హులను కాదని, ఇళ్లుండి, ఆస్తిపాస్తులున్న వారికి ఎలా ఇళ్లు కేటాయిస్తారంటూ అధికారులను నిలదీశారు. గ్రామసభ అంటే అందరి అభిప్రాయాలు సేకరించి తర్వాత అర్హులను ఎంపిక చేయాలి కానీ, ముందే మీరు అర్హుల జాబితాను సిద్ధం చేసుకొని తర్వాత వచ్చి చదవడం ఏంటంటూ అధికారుల తీరును ఎండగట్టారు. అధికార పార్టీ నాయకులు చెప్పిన వారి పేర్లు మాత్రమే ఉన్నాయని, తమ పేర్లు అస్సలు రాలేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- అడుగడుగునా అధికారులు నిలదీస్తున్న ప్రజలు....**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై ఆరు గ్యారెంటీ అమలుపై గ్రామసభలో అధికారులను ప్రజలు నిలదీస్తూనే ఉన్నారు. మండల వ్యాప్తంగా ఈరోజు అధికారులు నిర్వహించిన గ్రామసభలలో ప్రజలు ఇందిరమ్మ ఇల్లు. రేషన్ కార్డ్. పెన్షన్. రైతుబంధు. రైతు భరోసా తదితర అంశాలపై అధికారులను నిలదీస్తున్నారు. అర్హులైన వారికి కాకుండా అనర్హుల్‌గా ఉన్న వాళ్ళకి ఇందిరమ్మ ఇళ్లలను కేటాయిస్తున్నారని చాలా గ్రామసభల్లో ఈరోజు అదే తంతు జరిగింది.. కొన్ని గ్రామాల్లో గ్రామ సభల్లో ప్రజలు మళ్లీ తిరిగి అప్లికేషన్లు పెట్టుకోవడం జరిగింది.. గతంలో గ్రామసభలు జరిగినప్పుడు కూడా ఈ విధంగానే అప్లికేషన్ ఇచ్చామని మళ్లీ అప్లికేషన్లు ఇవ్వమని అధికారులు అంటున్నారు అంటూ ప్రజలు వాపోతున్నారు. ఎన్నిసార్లు అప్లికేషన్లు పెట్టాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

**- కొత్తగూడెం 5వ వార్డులో గందరగోళం...**

ప్రజాపాలన గ్రామసభలో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను అధికారులు ప్రకటించారు. జాబితాలో పేర్లు రాని కొందరు, తమ పేర్లు జాబితాలో ఎందుకు రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామసభకు వచ్చిన అధికారుల వద్దకు చేరుకొని నిలదీశారు. అర్హత ఉన్నప్పటికీ తమ పేర్లను లబ్ధిదారుల జాబితాలో ఎందుకు చేర్చలేదని అధికారులతో వాగ్వాదం చేశారు. దీంతో గ్రామసభలో గందరగోళ వాతావరణం నెలకొంది. అధికారులు వారిని మరలా ధరఖాస్తు చేసుకోవాలని, విచారణ చేసి అర్హులైతే జాబితాలో పేర్లు చేరుస్తామని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

**- జాబితాలో అర్హుల పేర్లు లేకపోవడంతో గందరగోళం**



నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన గ్రామసభల్లో అసలైన లబ్ధిదారుల పేర్లు రాకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రతీ ఒక్కరూ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. చుంచుపల్లి మండలం ఎన్‌కేనగర్ బదావత్ తండా పంచాయతీలో లబ్ధిదారులు ఆందోళన బాట పట్టారు. కోమటిపల్లి పంచాయతీలో తమ పంచాయతీని కార్పోరేషన్‌లో కలపవద్దని ఆందోళన చేశారు. అదే విధంగా మంగపేట పంచాయతీలో గ్రామసభ జరగకుండా ప్రజలు అడ్డుకున్నారు. ఇలా చాలా వరకు జరిగిన గ్రామసభల్లో ప్రజలు అధికారుల తీరును ఎండగట్టారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పినా కానీ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## నాలుగు రోజులపాటు గ్రామసభలు నిర్వహించాలి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం20 వార్డుల విస్తీర్ణత్తో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అతిపెద్ద పంచాయతీగా ఉన్న భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీలో సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు నాలుగు రోజులపాటు గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులు ఎంపిక జరగాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. ఈనెల 26వ తారీకు నుండి ప్రభుత్వం ప్రారంభిస్తున్న నాలుగు పథకాలు నిజమైన అర్హులకు అందాలంటే పట్టణంలోని 20 వార్డులను ఒకరోజు ఐదు వార్డులు చొప్పున నాలుగు రోజులపాటు గ్రామ సభలు నిర్వహించి గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను అదేవిధంగా నూతనంగా దరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల జాబితాలను తయారు చేసి పారదర్శకంగా అర్హులను గుర్తించాలని ఆయన కోరారు. ఇప్పటికే రేషన్ కార్డులు సొంత ఇల్లు లేక వేలాది మంది పేదలు నూతన ప్రభుత్వం పై ఆశగా ఎదురుచూస్తున్నారని అరులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలు అందాలంటే అధికారులు హడావుడిగా ఒక్కరోజు గ్రామ సభ పెట్టి గందరగోళానికి గురి చేయవద్దని నర్సారెడ్డి హితవు పలికారు. తక్కువ రోజులలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు సర్వే కొరకు అధికారులు బిఎల్ఓ లను ఒత్తిడికి గురి చేయటం సరైనది కాదని బిఎల్వోలు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10:00 దాకా సర్వే చేయాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులు గమనించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మరిన్ని రోజులు పొడిగించి అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని లేని పక్షంలో సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంభిస్తామని హెచ్చరించారు.

## ఇచ్చిన హామీలను అమలు పరచాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరవాలని బిఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్, కో.కన్వీనర్లు కణితి రాముడు, ఎం.డి. జానిపాషాలు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యిందని ఆయన దుయ్యబట్టారు. మాజీ ఎంపీపీ రేసులక్ష్మి, అపక వీర్రాజు, తదితరులున్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

-లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడం నిరంతర ప్రక్రియ

-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా తగిన చర్యలు చేపట్టాలని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అధికారులకు తెలిపారు. అలాగే సంక్షేమ పథకాలు అందించడం నిరంతర ప్రక్రియ అని లబ్ధిదారులు ఎవ్వరూ అధైర్యపడవద్దని ఆయన లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం నుంచి దుమ్ముగూడెం మండలంలో ప్రారంభమైన గ్రామసభల్లో భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.



దుమ్ము గూడెం మండలంలోని తూరుబాక, నర్సాపురం, లక్ష్మీనగరం, గంగోలు తదితర గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న గ్రామసభలను సందర్శించి గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసీల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో ఈదయ్య, ఎంపీవో రామకృష్ణ, ఏపీవో సుకన్య, ఏవో నవీన్‌కుమార్, పలువురు వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిల ఆగడాలను అరికట్టండి

లకారం ట్యాంక్ బండుపై జూదం, అసాంఘిక కార్యక్రమాలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త

ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ పై కొంతమంది ఆకతాయిలు పేకాట జూదం తో పాటుగా మద్యం మత్తులో పలు చిరు వ్యాపారుల దుకాణాలపై దాడులు చేయడం కొనసాగుతోందని సిపిఎం వన్ టౌన్ కమిటీ పేర్కొంది. ఆ ఆకతాయిల ఆటలు కట్టించాలని ఆ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం నగర కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా నేతృత్వంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కొంతమంది యువకులు పెడమార్గం పట్టినందున నిఘా పెట్టి వారిని దారిలో పెట్టాలని వారి వల్ల ఇబ్బందులు పడుతున్న బాధితులకు రక్షణగా నిలవాలని వారు డిమాండ్ చేశారు. ఖమ్మం నగరం తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు మంచి పర్యాటక కేంద్రంగా ఉన్న ట్యాంక్ బండ్ పేరును ఇటువంటి ఆకతాయిలు పాడు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. పర్యాటకులకు పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు కొందరికి అడ్డాగా మారుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. చుట్టూ సీసీ కెమెరాలు కూడా ఉన్నందున సిసి ఫుటేజీ పరిశీలించి ఆ ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ నాయకులు ఎంఎ జబ్బర్ ,మహిళా సంఘం ఐద్వా నాయకురాలు మెహరున్నీసా బేగం , సిపిఎం నాయకులు నవీన్ రెడ్డి , నాగిశెట్టి యాదగిరి ,కూరపాటి శ్రీను , గట్టు గిరిధర్ , తదితర నాయకులు ,చిరు వ్యాపారులు పాల్గొన్నారు. కొంతమంది దొంగతనాలకు పాల్పడ్డా రని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఇంగ్లీష్‌తో ఆత్మ విశ్వాసం పెంపొందించే కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, జనవరి 21, ప్రభాత వార్త:
ఇంగ్లీష్ తో విద్యార్థుల ఆత్మ విశ్వాసం పెంపొందించే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డిపిఆర్సి భవనంలో జరిగిన జిల్లా స్థాయి తెలంగాణ ఇంగ్లిష్ ఒలింపియాడ్ లో ముఖ్య అతిధిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో రాణిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. చరిత్రలో జరిగిన అనేక అద్భుత విషయాలను ప్రజలకు అందిస్తున్న మాధ్యమం భాష అని, అందుకే భాషల్లో రాణిస్తే ఇతర సబ్జెక్టు లలో కూడా విషయ పరిజ్ఞానాన్ని తేలికగా నేర్చుకుంటారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి ఉపాధ్యాయులు వారికి విద్యను అందించాలని, తద్వారా వారిని తరతరాల పేదరికం నుండి బయటపడేలా చేయాలని అన్నారు. ఇంగ్లిష్ లో ఆత్మ విశ్వాసంతో సంభాషణలు చేసేలా అందరూ ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఉపయోగపడేలా సబ్జెక్టు ఫోరం లు అనేక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ఆ రకంగా మంచి కార్యక్రమం నిర్వహించిన ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) ఖమ్మం వారిని అభినందించడమే కాకుండా, కార్యక్రమం నిర్వహణకు తోడ్పాటు అందించిన 26 మంది ఆంగ్ల ఉపాధ్యాయులను కలెక్టర్ స్వయంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంత అద్భుతంగా ఆంగ్లం లో ఉపన్యాసం ఇవ్వడం స్ఫూర్తివంతంగా ఉందని, ఇదే రకమైన ఆత్మ విశ్వాసం భవిష్యత్ లోనూ కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ ప్రతిభ ను మరింత మెరుగు పరచుకోవాలని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరాశర్మ, డిసిఇబి సెక్రటరీ నారాయణ, సిఎంఓ రాజ శేఖర్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కంపూడి జగదీష్, బత్తిని రామనాదం గౌరవ సలహాదారు కె. శ్రీనివాసరావు, ట్రెజరర్ సువర్ణ ప్రసాద్, భాస్కర్ నెల్లూరి నాగేశ్వర్ రావు, షఫీ, ముజీబ్, అమ్రు, శ్రీను, వసంత, శారద, ఆశ, శ్రీదేవి, జయరాజు, శంకర్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగేలా చూడాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలగర్ల హనుమంతరావు

## మిర్చి మార్కెట్ను సందర్శించి క్రయవిక్రయాల పరిశీలన



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి
ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఎల్లగర్ల హనుమంతరావు మార్కెట్కు వచ్చే రైతులకు తూనికలు తో సహా ధరల విషయంలోనూ ఎటువంటి అన్యాయం జరగకూడదని అన్నారు . అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని మార్కెట్ అధికారులను ఆదేశించారు. వైస్ చైర్మన్ తల్లాడ రాంబాబు డైరెక్టర్లు లతీఫ్ తో పాటు నాగేశ్వరరావు మరికొందరు డైరెక్టర్లతో కలిసి మిర్చి మార్కెట్ ను మంగళవారం జెండా పాటకు ముందే ఉదయమే పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ సిబ్బంది వివరాలను ఏ ఏ సమయాలు డ్యూటీలో ఎవరు ఉంటున్నారు అని వివరాలను మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి వద్ద మీటింగ్లో సోమవారం ఉన్న కార్యదర్శి మంగళవారం ఖమ్మం చేరుకున్నారు ఈ సందర్భంగా ఆయన మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు పాలకమండలి డైరెక్టర్లను కలుసుకున్నారు చైర్మన్ వైస్ చైర్మన్ లకు పాలక మండల కి అయిన శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ క్రయవిక్రయాలు, ధరల తో పాటుగా మార్కెట్ లావాదేవీల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా మార్కెట్ కు వచ్చిన మిర్చి రైతులతో ఆయన పంటల వివరాలు, ప్రస్తుతం మార్కెట్లో పలుకుతున్న ధర ,తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. గత రెండు రోజులుగా మార్కెట్ కు మిర్చి భారీగానే వస్తోంది. మంగళవారం 17వేల బస్తాలు వరకు మిర్చి మార్కెట్ కు వచ్చింది . మార్కెట్లో క్రయవిక్రయాల విషయాలతో పాటు ఇతర సౌకర్యాలకు సంబంధించి కానీ ,ఎటువంటి సమస్యలు ఉన్న, తమ దృష్టికి తేవాలని ఆయన రైతులకు తెలిపారు. ఈ సంవత్సరం మిర్చి ఎకరానికి ఎన్ని క్వింటాళ్లు దిగుబడి వచ్చింది, ప్రస్తుతం ఉన్న ధరలు వల్ల పెట్టుబడులు వస్తున్నాయా , నష్టం వస్తే , ఏ మేరకు నష్టం వస్తుంది అనే విషయాలను ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు.

# అయితగాని జనార్ధన్ కు తెలుగు కీర్తి అవార్డు

## వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమి, టీ ఏ ఎన్ ఎ బుక్ ఆఫ్ రికార్డ్స్ శ్రీ శ్రీ కళావేదికల సంయుక్త సత్కారం



ఖమ్మం జనవరి 21, ప్రభాత వార్త:
తెలుగు సాహితీ లోకంలో వివిధ సాహిత్య ప్రక్రియల్లో ప్రతిభను కనబరిచిన వారికి శ్రీ శ్రీ కళావేధిక మరియు వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమి, టీ ఏ ఎన్ ఎ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు సంయుక్తంగా జాతీయ ప్రతిభా పురస్కారాలు అందించారు. విజయవాడ నగరంలో శ్రీ కౌత పూర్ణానంద విలాస్ కళావేధికలో జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమంలో ఈ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన సాహిత్యంలో ప్రతిభ కనబరిచిన యువ కవులకు, రచయితలకు ఈ అవార్డులు అందజేశారు. విశిష్టమైన ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన అయితగాని జనార్ధన్ సాహితీ ప్రతిభకు గాను ఆయనకు తెలుగు కీర్తి అవార్డు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోయి భీమన్న గారి సతీమణి బోయి హైమావతి, శ్రీ శ్రీ కళావేధిక సీ ఈ ఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ రమావతి, ఈశ్వర్ భూషణ్, బోయపాటి చంద్రశేఖర్, తీగల సుదర్శన్ తో బాటు రెండు తెలుగు రాష్ట్రాల సాహితీ వేత్తలు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.




# గురుకులాల్లో ప్రవేశాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం జనవరి 21, ప్రభాత వార్త :
గురుకులాల్లో ప్రవేశాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఫిబ్రవరి 1 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26 విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్ మీడియం గురుకుల ప్రవేశాల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతులలో ఖాళీల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాలు, టి.జి. టి.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్. ఖమ్మం, పరిగి ఎస్ఓఈ లలో 8వ తరగతి ప్రవేశాలు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానించినట్లు, ఆసక్తి గలవారు ఫిబ్రవరి 1 లోపు కుల, ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, వివరాలకు https://tgcet.cgg.gov.in నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శివాయిగూడెం ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించండి

## సిపిఎం నాయకుల డిమాండ్

రఘునాధపాలెం ప్రభాతవార్త
శివాయ గూడెం పువ్వాడ ఉదయ నగర్ 192 సర్వేనెంబర్ 2009 లో ప్రభుత్వం ఇల్లు ఇళ్ల స్థలాల కొరకై పేద ప్రజల కి ఖమ్మం నియోజకవర్గం 2500 ఇళ్లకు సరిపడ ,జాగాలను 75 చదరపు గజాల ఇళ్ల స్థలాలని కేటాయించడం జరిగిందని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఇప్పుడు ఆ జాగాలకి సంబంధించి ప్రతి ఒక్క స్థలానికి ఐదు లక్షల లోన్లు కూడా ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నెంబర్ ఎంఏ జబ్బార్ డిమాండ్ చేశారు . ఇండ్ల స్థలాల సమస్యపై మాట్లాడుతూ అర్హులైన వారందరికీ లోన్లు మంజూరు చేసి అక్కడ స్థానికంగా రోడ్లు డ్రైనేజీ ,మంచినీళ్ల సౌకర్యం కరెంటు మీటర్లు ఏర్పాటు చేసి ప్రజలకి న్యాయం చేయాలన్నారు . సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి నాగులమీరా మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పుడైనా దీని మీద దృష్టి సాధించి ప్రజలకి మౌలిక సదుపాయాలు కల్పించి ఆదుకోవాలని అన్నారు . లేనియెడల ప్రజా పోరాటాలు తప్పన్నారు. రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి , నాగిశెట్టి యాదగిరి, కూరపాటి శ్రీను, గట్టుగిరి, మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు బేగం, దాసరి నాగేశ్వరరావు, ధనాలకోట రవికుమార్, ఎస్కె కాసిం గారు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీలంక వాస్తవ్యులు గొప్ప కళాకారుడు ఆర్.వి.యస్.శ్రీకాంత్‌కు ఘన సన్మానం

ఖమ్మం కల్చరల్ జనవరి 21 ప్రభాతవార్త:



ఖమ్మం నగరం శృంగేరి శంకరమఠం లో శ్రీశ్రీశ్రీ సద్గురు త్యాగరాజస్వామి వారి సప్తమ ఆరాధన మహోత్సవములలో భాగంగా చివరి రోజు శ్రీలంక వాస్తవ్యులు తవిల్ లయ జ్ఞాన అరసు , ఆవిల్ లయ కుభేర భూపతి , తవిల్ లయ విశారధ , తవల్ శిరోమణి , తవిల్ విద్వాన్ , శ్రీ ఆర్.వి.యస్.శ్రీకాంత్ కు ఘనంగా స్వాగతం పలికి పల్లకిలో ఊరేగించి పూల కిరీటంతో శాలవలతో సత్కరించి సన్మానించారు . తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం సంయుక్త కార్యదర్శి నాదస్వర విద్వాన్ దర్గా సైదులు , ఆంధ్ర రత్నం , స్వరలయ జ్ఞానమణి ఐ.ఆర్ ప్రత్యేక నాదస్వరం శ్రీ కె. యస్.యం.యోగేష్ , శ్రీ కె.యస్.యం.విశ్వనాథ్ , పి.కోట బ్రదర్స్ , శ్రీ కంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాన్ , ఆకాశవాణి మరియు దూరదర్శన్ ఏగ్రేడ్ ఆర్టిస్ట్స్ శ్రీ యస్.కరుణాకర్ (తుమకూరు) చే గొప్ప నాదస్వర కచేరి తో ముగిసింది




# అన్నివర్గాల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

**- పినపాక నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు**
**- అర్హులైన ప్రతినిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు**
**- మణుగూరు ప్రజాగ్రామసభల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 : అన్నివర్గాల శ్రేయస్సే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని, ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేయాలనేదే ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలంలోని




గుట్టమల్లారం, విప్పల సింగారం, దమ్మక్కపేట, ముత్యాలమ్మనగర్, మణుగూరు పట్టణంలోని బావనకుంట గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 4సంక్షేమ పథకాలను అమలుచేస్తుందని, అర్హులైన నిరుపేదలకు అందజేసేందుకు గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల కోసం ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటుచేసి ప్రతి పేద, బడుగుబలహీన కుటుంబాలకు ఈ నెల 26 గణతంత్ర దినోత్సవం రోజున హక్కు పత్రాలు అందజేసేవిధంగా కృషిచేస్తున్నదన్నారు. పినపాక నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరువచ్చాయని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రజాపాలన గ్రామసభలలో ప్రజలే అర్హులను గుర్తించాలని, పార్టీలకు అతీతంగా అన్ని పథకాలు అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోమణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ఎంపీవో వెంకటేశ్వరరావు, డీటీ కృష్ణ, ఎంఈవో స్వర్ణజ్యోతి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపట్ల నిర్లక్ష్యం వహించరాదు

**- మణుగూరు మండలం అరుంధతీనగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 :



విద్యార్థులకు ఉన్నతమైన విద్యబోధించాలని, విద్యార్థులపట్ల నిర్లక్ష్యం వహించరాదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం అరుంధతీనగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పరిశీలించారు. విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. తొలుత పాఠశాల చుట్టూ ప్రహరీగోడను పరిశీలించి, పాఠశాలకు సంబంధించి ఏసమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, నీలకంఠేశ్వరస్వామి ఆలయకమిటీ ఛైర్మన్ కూచిపూడి బాబు, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

**- బీఆర్ఎస్ మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 :



ప్రతిఒక్క కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్ మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం తోగ్గూడెం, అశోక్‌నగర్ గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్‌పార్టీ సమావేశాలలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరుగ్యారెంటీలు 420హామీలు ఏఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ప్రతిగ్రామంలో కాంగ్రెస్‌ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తూ ప్రజలను చైతన్యం చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, బొలిశెట్టి నవీన్, నూకారపు రమేష్, ఆవుల నర్సింహారావు, వట్టం రాంబాబు, బొగ్గం రజిత, ముద్దంగుల కృష్ణ, శ్రీనివాస్, వీరస్వామి, ఎడవల్లి వెంకటయ్య, రమ్య, బర్మావత్ నర్సింహారావు, వెంకటసోములు, కంబంపాటి ఉపేంద్ర, గాజుల నరేష్, బీరమ్మ, వెంకన్న, హేమంతరావు, రాంబాబు, కట్టా రాజ్‌కుమార్, నర్సింహారావు, సుజాత, గౌస్యాబేగం, లక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.

## నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త,జనవరి 21. మండల పరిధిలోని తురుమలగూడెం గ్రామపంచాయితీ నివాసి అశ్వాపురం పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ భూక్య చందులాల్ మాతృమూర్తి భూక్య వాలి అనారోగ్యంతో మరణించగా అట్టి విషయం తెలుసుకున్న అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్లి భూక్య వాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య. ఈ కార్యక్రమం లో ఓరుగంటి రమేష్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు హర్ష, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్కే మోసిన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాళిదాసు, గ్రామ అధ్యక్షుడు కలేటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ నెల 26న గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం ఏరియా అధికారులతో కలిసి పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. రిపబ్లిక్‌డే వేడుకలకు విచ్చేసే అన్ని పాఠశాలల నిర్వాహకులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సంబంధిత పనులను త్వరగా పూర్తిచేయాలని ఏరియా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఎస్ఈ(ఈఅండ్ఎం) మధుసూదన్, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, డీవైఎస్ఈ(ఈఅండ్ఎం) శోభన్‌బాబు, సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, డీవీఎస్ఎన్ ప్రవీణ్, జాన్‌వెస్లీ, అజయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ధరఖాస్తుదారునికి పథకాలు అందజేయాలి

**- సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 : ప్రజాపాలన గ్రామసభలో ధరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ రాష్ట్రప్రభుత్వ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందజేయాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని హమాలీసంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతిఒక్క కుటుంబానికి రాష్ట్రప్రభుత్వ పథకాలు అందేలా పారదర్శకంగా సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు దామల్ల లెనిన్‌బాబు, కొడిశాల రాములు, కమిటీసభ్యులు సుధాకర్, శ్రీను, సాంబయ్య, జగదీష్, రమేష్, నాగేశ్వరరావు, అంజి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షునికి ఘనసన్మానం

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, జనవరి 21 :



మణుగూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పిండిగ వెంకట్‌ను శ్రీభార్గవ ఆటోమొబైల్స్, మైత్రిహోండా షోరూమ్స్ ఓనర్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. తొలుత పుష్పగుచ్ఛం, జ్ఞాపికలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాసిరెడ్డి విజయ్‌భాస్కర్‌రెడ్డి, మైత్రి గ్రూప్స్ అధినేత వెంకట్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, ఎస్.గణేష్‌రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఎ.అశోక్‌రెడ్డి, జి.అవినాష్‌రెడ్డి, రామిరెడ్డి, శంకర్‌రెడ్డి, పి.అప్పారావు, కె.నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

**- నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో**



మణుగూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన పిండిగ వెంకట్‌ను మంగళవారం నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో మణుగూరు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ గ్రౌండ్‌లో ఘనంగా సన్మానించారు. తొలుత పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. వాకర్స్ సామా శ్రీనివాసరెడ్డి, ఎన్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, రావులపల్లి రామ్మూర్తి, వడ్లానం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, దొబ్బల శేషగిరిరావు, శ్యామల రామిరెడ్డి, కటకం సతీష్, శంకర్‌రెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, ప్రసాద్, కనుకు రమేష్, భద్రు, బాంబే వెంకటేశ్వర్‌రావు, గోల్డ్‌షాప్ శంకర్, కురిమెల్ల శ్రీనివాసరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొండి శ్యామ్‌కుమార్, రాంరెడ్డి, వినీల్, వంగా సంతోష్, ఆర్.సుమన్, ఎ.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభ

అశ్వాపురంటౌన్, ప్రభాతవార్త, జనవరి 21. అశ్వాపురం మండలం, సీతారాంపురం పంచాయితీ లో ఎంపీడీవో వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి.ఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో ప్రభుత్వ అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎండిఓ వరప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సభల ప్రభుత్వ ఉద్దేశాలను తెలిపారు. అశ్వాపురం పిఏసిఎస్ డైరెక్టర్ బెల్లి బాబురావు, రామారావు మరియు మండల నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు గ్రంథాలయం ఒక వరం: పి ఓ రాహుల్

**ఇల్లందు, జనవరి 21, ప్రభాతవార్త:** గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు ఒక వరమని ఐటీడీఏ పిఓ బి. రాహుల్ అన్నారు. మంగళవారం జెకె కాలనీలోని గ్రంథాలయాన్ని పరిశీలించారు. గ్రంథాలయంలోని గదులను, పాఠకుల కోసం ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలను చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులకు డీఎస్సీ, ఎస్సై, పోలీస్, ఇతర గ్రూపులకు సంబంధించిన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి న్యూస్ పేపర్లు, సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. నిరుద్యోగ యువతి, యువకులు, పాఠకుల కోసం ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉండే విధంగా అమర్చాలని, యువతీ, యువకులు, పాఠకులు అడిగిన గ్రూపులకు సంబంధించిన పుస్తకాలు, పేపర్లు వెంటనే ఇవ్వాలన్నారు. ఈనెల 26 నుంచి



అందరికీ అందుబాటులో ఉండేలా ప్రతిరోజూ గ్రంథాలయం తెరిచి ఉండాలని, గ్రంథాలయంలోని పుస్తకాలు, మెటీరియల్ పూర్తిస్థాయిలో అమర్చిన తర్వాత దానికి సంబంధించిన ఫోటోలు తనకు పంపించాలని లైబ్రేరియన్ రుక్మిణిని ఆదేశించారు. అనంతరం సుదిమళ్ళలోని కళాశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. టాయిలెట్లకు సంబంధించిన డోర్లు, కరెంటు పనులు, ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి కనెక్షన్ ఇస్తున్న పైపు లైన్ పనులు ఈనెల 25 వరకు పూర్తయ్యేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ తరగతి గదిని పరిశీలించి విద్యార్థినిలతో మాట్లాడారు. క్రమం తప్పకుండా ప్రతిరోజు క్లాసులకు అటెండ్ కావాలని, బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. జీవితంలో పైకి రావడానికి మనసులో ఒక గోల్ పెట్టుకుని అనుకున్నది సాధించాలని సూచించారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేసి నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం ప్రతిరోజు పిల్లలకు వంట చేసి పెట్టాలన్నారు. వంట చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం కళాశాలలోని వంటగది, స్టోర్ రూమ్, ఇతర రూములను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సిఓ నాగార్జున రావు, ఏటీడీఓ రాధమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఏఈ సాలార్, రాజు, లైబ్రేరియన్ రుక్మిణి, ప్రిన్సిపాల్ మాధవి, రత్నకుమారి తదితరులు ఉన్నారు.

# కార్మికుల పక్షపాతి ఏఐటీయూసీ

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల పక్షపాతిగా కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని, ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య స్థానిక జెకె సివిల్ డిపార్ట్మెంట్ వద్ద జరిగిన కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఫిట్ సమావేశంలో అన్నారు కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించే సంఘం కేవలం ఎఐటియుసినె సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికులకు బ్యాంకు జీతాలు, మెడికల్ సౌకర్యం, పిఎఫ్ రికవరీ సింగరేణి లాబీల్లో వాటా ఇలా అనేక హక్కులు సాదించిన ఘనత ఎఐటియుసిది సింగరేణి లో గతంలో ప్రభుత్వం అనుబంధ సంఘాలు వచ్చాయి కనుమరుగు అయినాయి కాని ఎవరు వచ్చిన ఎవరు లేకున్నా ఎఐటియుసి ఎర్రజెండా నిరంతరం కొనసాగుతు అన్నారు. 105 సంవత్సరాలుగా కార్మికుల కోసం శ్రమిస్తున్నామని అన్నారు ఈమధ్య కాలంలో ప్రభుత్వ అనుబంధ సంఘాం పదిసంవత్సరాలుగా అడ్రస్ లెని నాయకులు పలు పార్టీ లలో పదవులు అనుభవించి ప్రభుత్వం పొగానె మల్లి అధికార పార్టీలో చేరి కార్మికుల కోసం పోరాడుతాం మాయునియన్లో చేరండి హక్కులు సాదిస్తామని నక్క వినయాలు వల్లిస్తున్నారని విమర్శించారు.గతంలో అధికార బిఆర్ఎస్ లో వుండి ఎమి ఒరగబెట్టినారని ఎద్దేవా చేశారు .నేడు కాంగ్రెస్ అధికారంలోకి



రాగానే కార్మికుల పై ప్రేమ ఒలకబోస్తు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని కార్మికులు వారి మాటలను నమ్మొద్దని కొరారు. అధికారం కొల్పోతె కనబడని సంఘం ఐఎన్టీయుసి గతంలో ఎక్కడున్నారొ కార్మికులు గ్రహించి నిరంతరం కార్మికుల పక్షాన పొరాడె సంఘం ఎఐటియుసి ని బలొపేతం కొసం శ్రమించాలని పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్,ఎం శ్రీనివాస్, వందు, లక్ష్మణ్, రాజలింగం, భావ్ సింగ్, తరుణ్, సురేష్, జగన్, గంగా, లీలావతి, జమున, ఎల్లమ్మ, సైదా, కనకతార తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో గందరగోళంగా గ్రామ సభలు..

**టేకులపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని ముత్యాలపాడు క్రాస్ రోడ్ పంచాయతీ, రాంపురం, చుక్కల బోడు, రోళ్ళపాడు, పెట్రాంచెలక, కుంటాల్ల, ఎర్రాయిగూడెం, ముక్కంపాడు, బర్లగూడెం గ్రామపంచాయతీలలో మంగళవారం గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామపంచాయతీ, కుంటల్ల, చుక్కలబోర్డు గ్రామ సభలో కాసేపు గందరగోళం నెలకొంది. నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేయట్లేదని అనర్హులని ఎంపిక చేశారని గ్రామస్తులు కాసేపు ఆందోళనకు దిగారు. దీంతో అధికారులు లబ్ధిదారులు దరఖాస్తు ఇవ్వాలని వాటిని పరిశీలించి ఎంపిక చేస్తామని స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ లాల్ చందు తెలిపారు. పలు పంచాయతీలలో ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్న గ్రామ సభలు, గందరగోళం మధ్య కొనసాగాయి. ఒకే కుటుంబంలో ఎక్కువ మంది పేర్లు ఉన్నాయని, నిజమైన లబ్ధిదారుల పేర్లు లేవని ముత్యాలపాడు క్రాస్ రోడ్ పంచాయతీ గ్రామంలోని గ్రామసభలో అర్హులైన లబ్ధిదారులకు ఆత్మీయ రైతు భరోసా జాబితాలో పేర్లు రాలేదని అసలైన లబ్ధిదారులు ఎంపిక చేయాలని కుంటల్ల, చుక్కలబోడు, ముత్యాలపాడు క్రాస్ రోడ్



గ్రామపంచాయతీలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందంటూ ప్రజలు మండి పడుతున్నారు. మార్పు కోసం కాంగ్రెస్కు ఓటేస్తే మా బతులకును ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ నెల24 వరకు గ్రామ సభలు కొనసాగనున్నాయి.

## 23న హిందూ, ముస్లిం ఐక్యత జిల్లా సభ

**ఇల్లందు, జనవరి 21, ప్రభాతవార్త:** పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్దనున్న పెన్షనర్ల భవన్లో ఈనెల 23న జరుగు హిందూ, ముస్లిం ఐక్యత జిల్లా సభను విజయవంతం చేయాలని జై భారత్ బీసీ పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమిశెట్టి వీరన్న పిలుపునిచ్చారు. మంగళవారం ఇందిరానగర్ లోని మసీదు వద్ద జిల్లా సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మత సామరస్యం కోసం, హిందూ, ముస్లిం ఐక్యత కోసం పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలకు మద్దతు ఇచ్చేందుకు ఐక్యత సభకు రావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అహమద్ ఆజాద్, ఘని, ఇస్మాయిల్, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మద్యం దోపిడి పై ఎమ్మెల్యేకు వినతి పత్రం..

**ఇల్లందు, జనవరి 21, ప్రభాతవార్త:** పట్టణంలో మద్యం వ్యాపారులు చేస్తున్న అక్రమ, ఆర్థిక దోపిడిని అరికట్టాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పడిదల నవీన్ ఆధ్వర్యంలో క్యాంప్ ఆఫీస్ నందు వినతి పత్రం అందించారు. ప్రజలకు అవసరమైన మద్యం బ్రాండ్లను వైన్ షాపులో ఉంచకుండా బెల్ట్ షాపులకు అక్రమంగా తరలిస్తూ తరలిస్తున్నారు. బెల్ట్ షాపుల్లో ఎంఆర్పి పై 30 నుండి 40 అధిక ధరలకు అమ్ముతూ ప్రజల జేబులు గుల్ల చేస్తున్నారన్నారు. వైన్ షాపుల్లో అధిక కమిషన్ వచ్చే, ఎప్పుడు వినని, కనని కొత్త బ్రాండ్లను ప్రజలకు అంటగడుతున్నారన్నారు. నాణ్యతలేని ఈ బ్రాండ్ల వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలకు అవసరమైన బ్రాండ్లను వైన్ షాపుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నేడు ఇల్లందులో పొంగులేటి పర్యటన.. 40 కోట్లతో అభివృద్ధి పనులు:

**ఇల్లందు, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు ఇల్లందులో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వస్తున్నారని, మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఇల్లందు మండలం, పట్టణ పరిధిలో 30 కోట్ల రూపాయలతో 24 ఏరియాలోని బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, జేకే కాలనీలో డిజిటల్ లైబ్రరీ వంటి అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. 10 కోట్ల రూపాయలతో సుభాష్ నగర్ నుండి లలితాపురం వరకు బిటి రోడ్డు, 24 ఏరియాలో సిసి రోడ్లు, గోవింద్ సెంటర్ నందు ప్రైమరి హెల్త్ సెంటర్ కు శంకుస్థాపనలు చేయనున్నారన్నారు.

## అర్హులను జాబితాలో చేర్చాలి గ్రామ సభలో ప్రజలు



**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలకు అర్హులైన వారిని గుర్తించు జాబితాలో చేర్చాలని సిపిఎం నాయకులు, అబ్దుల్ న బి, స్థానిక ప్రజల డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లందు మండలం తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్ పంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో అర్హులైన వారి పేర్లను జాబితాలో చేర్చలేదని, అనర్హులను అర్హులుగా గుర్తించాలని ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్వో రవికుమార్ ను ప్రశ్నించరు. ఈ క్రమంలో ప్రజలు రెవెన్యూ అధికారులతో వాగ్వాదం పెట్టుకున్నారు. తమను సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. స్పందించిన తహసిల్దార్ అర్హుల వివరాలను సర్వే చేసి గుర్తిస్తామన్నారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.

## సింగరేణి అధికారుల వేధింపులు ఆపాలి:

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:**



21 ఫీట్ ఏరియాలో సింగరేణి అధికారుల వేధింపులు అధికమయ్యాయని వెంటనే ఆపాలని ఇల్లందు తహసిల్దార్ కోట రవికుమార్ కు 21 ఫీట్ అఖిలపక్షం నాయకులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం గ్రామ సభలో అఖిలపక్ష నాయకులు తహసీల్దార్ కోట రవికుమార్ కు, విజయలక్ష్మి నగర్ అన్న కార్యదర్శి సందీప్ లకు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు.సింగరేణి అధికారుల వేధింపుల గురించి మొర పెట్టుకున్నారు. తాము తాతల కాలంనుండి వారసత్వంగా ఇక్కడ నివసిస్తున్నామని రోజురోజుకు సింగరేణి అధికారులు నిర్భందం విధిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తమ ఇల్లు మరమ్మత్తులు కూడ చేసు కో నివ్వడం లేదని,ఇక్కడినుండి ఖాళీ చేయండి ఇది సింగరేణి స్థలం అని అభద్రతా భావాన్ని కలిగి స్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, తిలక్ నగర్ మాజీ సర్పంచ్ దనసరి స్రవంతి, రాజు, ఎట్టి హరికృష్ణ, సీపీఐ వెన్నంపల్లి శ్రీనివాస్,సదానందం, మాజీ ఉప సర్పంచ్ తాండ్ర నాగరాజు,క్లింట్ రోచ్ , చాందావత్ రమేష్, గుళ్ళ సదయ్య, లాలు,సీసీ స్వర్ణ లత,అంగన్వాడీ, వీ ఓ ఏ సుల్తానా, వెంకట రాజం, గుండేటి శివ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డ్ ప్రామాణికంతో భూమి లేని పేదలకు తీవ్ర నష్టం

దమ్మపేట ,ఏజెన్సీ ,జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు సంబంధించి ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారికి జాబ్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడంతో భూమిలేని పేదలకు నష్టం వాటిల్లుతుందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. దమ్మపేట పంచాయతీలో నల్లకుంట, నెమలిపేట, దమ్మపేట టౌన్ కలుపుకొని 1100 మంది ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉన్నారు. ఇందులో 702 మంది ఉపాధి హామీ పథకంలో పనికి హాజరవుతున్నారు. ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని దినాలను ప్రామాణికంగా తీసుకొని ఎంపిక చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకంతో భూములేని పేదలు ఏరోజుకారోజు కష్టపడితే కానీ దొక్కాడని కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయనేది కొంతమంది ప్రజల బలమైన వాదన. రోజులో ఉపాధి హామీ పనిలో కొన్ని గంటలు మాత్రమే పనిచేసి మిగిలిన సమయంలో వేరే పని చేసుకోవడానికి వీలు లేకపోవడంతో



భూమిలేని నిరుపేదలు తమ పిల్లల భవిష్యత్తును వారి జీవన భృతి కోసం వివిధ రకాల పనులు చేసుకుని జీవిస్తున్నారు. అటువంటివారు ఉపాధి హామీ పథకంలో పనిచేయకపోవడంతో వారికి జాబు కార్డు లేక ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఎంపికయ్యే అవకాశాలు లేవు. దీనితో అసలైన భూములేని లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ఉపాధి హామీ జాబు కార్డు కలిగిన 150 మంది లబ్ధిదారులను ఎంపిక జరిగింది. ప్రతిరోజు పని చేసి సంపాదిస్తే తప్ప పూట గడవని భూములేని కుటుంబాలు ఉపాధి హామీ పథకం లో 20 రోజులు పనికి వెళ్లలేదని జాబ్ కార్డు ప్రామాణికంగా తీసుకోవడంతో తమకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ కార్డు ప్రామాణికం గా తీసుకోకుండా భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించే విధంగా గ్రామ సభలో తీర్మానాలు చేసి అధికారులు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి భూమిలేని నిరుపేదలకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

# సోలార్ విద్యుత్‌పై అవగాహన - పైలెట్ ప్రాజెక్టుగా గండుగులపల్లి

దమ్మపేట, జనవరి 21 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గండుగులపల్లి పంచాయతీని సోలార్ విద్యుత్ పథకం కోసం పైల్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో మంగళవారం గ్రామంలో విద్యుత్ వినియోగదారులకు సోలార్ విద్యుత్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం జారె మాట్లాడుతూ సోలార్ విద్యుత్ సిస్టం ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 100శాతం రాయితీతో లబ్దిదారులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అమర్చుతుందని అన్నారు. సోలార్ విద్యుత్ ద్వారా మిగులు విద్యుత్‌ను ప్రభుత్వమే కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తుందన్నారు. గండుగులపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్ సిస్టం విజయవంతం కాగానే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ గ్రామానికి ఈ



పథకం విస్తరిస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిల సహకారంతో నియోజకవర్గాన్ని రాబోయే రోజుల్లో అన్ని విధాలా అభివృద్ధి చేస్తాని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 4వేలకు పైగా కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇంకా ఏమైనా సమస్యాత్మకంగా ఉన్న విద్యుత్ లైన్లు, కరెంట్ పోల్స్ ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిడి మహేందర్, డిఇ నందయ్య, ఎడిఇ వెంకటరత్నం, ఎఇలు రమేష్, రవి, సంతోష్, సాయి కిరణ్, సబ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, విజయ్, శివశంకర్, ఎస్ఎల్ఐ రత్నాజీ, ఎల్ఐలు సురేష్, జి వెంకటేశ్వరావు, బి వెంకటేశ్వరావు, విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలుకు కాంగ్రెస్ సర్కార్ శ్రీకారం

కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:

సంక్షేమ పథకాలు అమలుకు కాంగ్రెస్ సర్కార్ శ్రీకారం చుట్టిందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.అర్హులందరికి పథకాలు అందిస్తామని ప్రజలు ఆందోళన చెందొద్దని అన్నారు.కామేపల్లి మండలం కొమ్మినేపల్లి,రుక్కితండా,బండిపాడు గ్రామాల్లో ఎంపీడీవో జి.రవీందర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గ్రామ సభలలో ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు.దేశ చరిత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి 6గ్యారంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరగకముందే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, రాబోయే రోజులలో ఇంకా పేదలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలుప్రకటించనున్నదని స్పష్టం చేశారు. రేషన్‌కార్డుల జాబితాను ప్రకటించారు. ఇంకా జాబితాలో లేని వారు ,దరఖాస్తు చేయని వారు కూడా తిరిగి గ్రామ సభలలో,ఎంపీడీవో ఆఫీసులో దరఖాస్తు చేసుకోవచ్చని,ఇది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే కనకయ్య అన్నారు.మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... గతంలో కీర్తిశేషులు రాంరెడ్డి వెంకట్‌రెడ్డి హాయాంలో కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ గ్రామంలో పేద, దళిత కులాలకు అతీతంగా దాదాపు 500ఇళ్ళకు పైగా మంజూరు చేశారని,గ్రామంలో 80శాతం పైగా రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పండితాపురం గ్రామంలో గత 50సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఆ తర్వాత మళ్ళీ కాంగ్రెస్ పార్టీ హాయాంలోనే ఇండ్లు మంజూరు అయ్యాయని, తిరిగి ఈనాడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు అవుతున్నాయని, పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆలోచిస్తుందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, 200యూనిట్ల లోపు ఉచిత కరెంటు లాంటి 6గ్యరంటీ పథకాల అమలుతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ పార్టీ హాయాంలోనే తప్ప మిగతా పార్టీల వారు పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు.గత ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పు చేసి పేద ప్రజల నెత్తిన భారం వేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని హర్షం ప్రకటించారు.గ్రామ సభకు ముందు మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో భారీ ఎత్తున గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ర్యాలీతో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, షేక్ ఫత్తేఅహమ్మద్,మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, పీఏసీఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హన్మంతరావు, తోటకూరి శివయ్య, దమ్మాలపాటి సత్యనారాయణ, బానోత్ నర్సింహా నాయక్, మద్దినేని రమేష్‌బాబు, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, బొడ్డ లక్ష్మీనారాయణ, భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, మేకల మల్లిఖార్జునరావు, శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య, మేకపోతుల మహేష్, బండి లక్ష్మనర్సు, బొమ్మగాని పిచ్చయ్య, నాగరాజు,పాల్గొన్నారు.




## పోతినేనికి మాజీ ఎమ్మెల్యే తాటి పరామర్శ



దమ్మపేట, ఏజెన్సీ, జనవరి 21 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతినేని శ్రీరామ వెంకట్రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది దమ్మపేట తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకొని మంగళవారం పోతినేని శ్రీరామ వెంకట్రావు ను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు,పానుగంటి రాంబాబు, గాజుబోయిన యేసు ఉన్నారు.

## లబ్దిదారుల ఎంపికలో పొరపాట్లు జరగకుండా చూడాలి





దమ్మపేట, జనవరి 21 ప్రభాతవార్త:

మండల పరిధిలోని మొండివర్రె గ్రామ పంచాయతీలో జరుగుతున్న గ్రామసభను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం పరిశీలించారు. ఈక్రమంలో సభ జరుగుతున్న తీరు, అధికారులు నమోదు చేస్తున్న సమాచారాన్ని జారె పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా గ్రామస్తుల సలహాలు సూచనల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. లబ్దిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకునే బాధ్యత అధికారులదేనని అన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే జారెను శాలువాతో పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ, ఇంచార్జి తహశీల్దార్, పంచాయతీ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త అంతిమ సంస్కారానికి రూ.10వేల అందజేత



అశ్వారావుపేట రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పోలుమూరి నాగలక్ష్మి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కట్రం స్వామిదొర మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఇటీవల ఆమె టిడిపి సభ్యత్వం తీసుకున్న నేపథ్యంలో అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం పార్టీ సభ్యత్వ నిబంధనల ప్రకారం వచ్చే రూ.10వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నార్లపాటి శ్రీనివాసరావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా కొనసాగిన గ్రామసభ సర్వే

## అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి
## మా మధ్య గొడవలు సృష్టిస్తారా అధికారులకు ప్రజల సూటి ప్రశ్న

*కారేపల్లి జనవరి 21 ప్రభాతవార్త*

అనర్హులైన వ్యక్తులకు లబ్ధిదారుల జాబితాలో పేర్లు వచ్చాయని ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకోవాలని కోరుతూ బజ్జ తండాలో జరిగిన గ్రామసభ రసవత్తరంగా కొనసాగింది లబ్ధిదారుల జాబితా సక్రమంగా లేదని మా మధ్య గొడవలు సృష్టిస్తారని పలువురు అధికారులకు సూటి ప్రశ్నలు సంధించారు వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం బజ్జ తండా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీవో సురేంద్ర అధ్యక్షతన మంగళవారం ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి జరిగిన గ్రామసభ రసభాసగా కొనసాగింది. గ్రామ సభ ప్రారంభం కాగానే ఏర్పాటుచేసిన మైక్ సెట్ సక్రమంగా రాకపోవడంతో ఎంపీడీవో తీవ్ర అసహనానికి



గురయ్యాడు. అదేవిధంగా గ్రామ సభకు విచ్చేసిన ఎండలో నిలబడి ఎలా వీక్షిస్తారని స్థానికులు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ఇది ఇలా ఉంటే పంచాయతీ కార్యదర్శి ఏర్పాట్లలో పూర్తిగా విఫలమైనట్లు స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా పేర్లు చదువుతుండగా గ్రామ సభలో పలువురు అభ్యంతరాలు తెలిపారు. అధికారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే సక్రమంగా లేదని ఇల్లు ఉన్న వారికి కూడా జాబితాలో పేర్లొచ్చాయని పలువురు తెలిపారు. ఎంపీడీవో జోక్యం చేసుకొని ఇది కేవలం అర్హులైన లబ్ధిదారుల జాబితా మాత్రమేనని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేస్తే ఆరోపణలు వచ్చిన వారి పేర్లు తొలగిస్తామని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు ఇవ్వాలనే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని పేర్కొన్నారు. దీంతో మరొకసారి లబ్ధిదారుల జాబితా చదవడంతో గ్రామస్తులు పలు అభ్యంతరాలు తెలిపారు. కాగా గ్రామానికి చెందిన నాయకుడు బానోతు రాందాస్ మాట్లాడుతూ మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులలో అందరికీ ఇల్లు ఇవ్వాలని, కొందరికి మాత్రమే వచ్చే పరిస్థితి ఉంటే అట్టడుగు స్థాయిలో పేదరికంలో ఉంటూ ఇల్లు లేని నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అజ్మీరా హేమ్లా, అజ్మీరా నారాయణ, వాంకుడోత్ హనుమంతరావు, గూగుల్ రత్ని, మాలోత్విజయ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### రోడ్డు ప్రమాద బాధితునికి గౌసుద్దీన్ సాయం

*కారేపల్లి జనవరి 21 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన షేక్ జాఫర్ జామై మసీదులో మోజన్ పనిచేస్తున్న వారం క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ ఆసుపత్రికి ఇంటికి వచ్చిన షేక్ జాఫర్ మోజన్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం 5000 వేలు రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, సద్దాం హుస్సే న్ అబ్దుల్ వాహెబ్ ఫిరోజ్ యాకూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

### అధికారులను నిలదీసిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ

*కొత్తగూడెం టౌన్, జనవరి 21 - ప్రభాతవార్త:*

టిఆర్ఎస్ హయాంలో సబ్బండవర్ణాల ప్రజలకు సంక్షేమ పథకాలను దరిచేరిస్తే... కాంగ్రెస్ కొందరికే సంక్షేమ పథకాలు అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టి ప్రభుత్వ పలలను దూరం చేస్తున్నారని మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు.ప్రభుత్వ భూమి అమ్మకానికి పెట్టీ రైతు భరోసా?ప్రజలకు ఇచ్చిన హామీలు, ఎన్నికల మ్యానిఫెస్ట్ అమలు చేయాలని ప్రజలు నిలదిస్తుంటే... ఒక్క హామీ అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు.. సంక్షేమ పథకాలు అర్హుల గుర్తింపు అని ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు చేసే కార్యక్రమం ఇది తప్పా ప్రజలకు ఉపయోగం ఏమి లేదని అన్నారు. ఎన్ని సార్లు రేషన్ కార్డుల కోసం వందలు వందలు ఖర్చులు చేసి జిరాక్సులు తీపిస్తే ప్రజా పాలల్లో ఇచ్చిన దరఖాస్తులను ఏం చేశారని అన్నారు. ప్రజాపాలన దరఖాస్తులో ప్రజలు స్వీయ ధ్రువీకరణతో ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి కానీ అవి ఎక్కడో చెత్త బుట్టల వేసి ఈ విధంగా చేయడం సరికాదు అన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తిస్తాయి

*కారేపల్లి జనవరి 21 ప్రభాతవార్త.*

ఈ నెల జనవరి 26వ తేదీ నుండి ప్రారంభమయ్యే నాలుగు పథకాలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల ప్రత్యేక అధికారి గంగాధర్ అన్నారు. సింగరేణి మండలంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల" గ్రామ సభలు మండలంలోని బజ్జీ తండా బాజీ మల్లయ్య గూడెం చిన్నమడింపల్లి గంగారం తండా దుబ్బ తండా గాదెపాడు గుట్ట కింద గుంపు గేటు కారేపల్లి నాను నగర్ తండా మోట్ల గూడెం రావోజీ తండా సూర్య తండా టేకులగూడెం వెంకటయ్య తండా గిద్ద వారి గూడెం గ్రామాల్లో జరిగాయి . మండల పరిధిలోని వెంకటయ్య తండా



గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభయందు మండల ప్రత్యేక అధికారి గంగాధర్ మాట్లాడుతూ అర్హత ఉండి జాబితాలో రాని వ్యక్తులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చున్నారు ఎంపీడీవో కార్యాలయంలో కూడా ప్రజాపాలన దరఖాస్తులు ఇవ్వవచ్చు అన్నారు. జాబితాలోని లబ్ధిదారుల ఎంపికపై అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో తెలిపితే విచారణ నిర్వహించి అర్హులకు అవకాశం ఇస్తామన్నారు. మూడు రోజులపాటు కొనసాగే గ్రామ సభల్లో స్థానిక ప్రజలు హాజరు కావాలని సూచించారు. ఈ సభలో మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ మాట్లాడుతూ ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు తో పాటు ఇతర పథకాలు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. గత టిఆర్ఎస్ పాలనలో ఎవ్వరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని నేడు ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తుందని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని సూర్య తండా గ్రామ సభలో ఎంఈఓ జయరాజు అధ్యక్షతన నిర్వహించారు గ్రామ సభ ప్రారంభం కాగానే స్వల్ప వివాదం తలెత్తే క్రమంలో ఎంఈఓ జయరాజ్ జోక్యం చేసుకొని సభ సజావుగా సాగేందుకు వారించారు. అనంతరం వివిధ పథకాలకు సంబంధించి లబ్ధిదారులు అందజేసే దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగ్రహంతో పెల్లుబికిన గ్రామసభలు ...

## . అర్హుల ఎంపిక స్థానిక అధికారులకు తెలువదట..
## అధికారులు తీరుపై మండిపడ్డ ప్రజలు, పలు పార్టీలు...
## పలుకుబడికే పథకాల పట్టమా .. సామాన్యుడుకి కొసరు సరినా
## ... చిన్నమునగాల గ్రామసభను అడ్డుకున్న ప్రజలు.






*కొణిజర్ల జనవరి 21 ప్రభాత వార్త*

: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 21 నుండి 24 వరకు నాలుగు రోజులు పాటు ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ పథకాల్లో భాగంగా ఆయా మండలాల పరిధిలో గల గ్రామాల పంచాయతీల ప్రత్యేక అధికారుల అధ్యక్షతన, ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించి తదనంతరం అట్టి నివేదికలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అదేరోజు సమర్పించాలనే ఆదేశాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో ప్రజాగ్రవాహంతో పెల్లుబికింది.కొణిజర్ల మండల పరిధిలో అన్నవరం, చిన్నగోపతి, చిన్నమునగాల, గద్దల గూడెం, మెకాల కుంట, రాజ్యా తండా, రామనార్సయ్య నగర్, తీగల బంజర గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఇట్టి సభలకు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సంబందిత అధికారులు పేదలకు అందవలసిన ప్రజా పాలన సంక్షేమ పథకాల అర్హుల జాబితాను చదివి వినిపించగా,అతి కొద్ది మంది పేర్లు మాత్రమే ఉండడంతో మిగతా ప్రజలు ఆగ్రహంతో అక్కడున్న అధికారులను ఇదేంటని ప్రశ్నించగా బదులు సమాధానంగా వారి ప్రజా పాలన లబ్ధిదారుల ఎంపికలో మాకు ఎలాంటి ప్రమేయం లేదని, ఏ విధమైన సమాచారం కూడ తెలువదాని అంతా పై స్థాయి అధికారులే లాస్ట్ సిద్ధం చేసినారని అభ్యంతరాలు ఉంటే కలెక్టర్ వారిని కూడ కాలువ వచ్చునని, సూచనలు తెలిపి తెలుపడంతో, ఈ మాత్రం దానికి గ్రామ సభలు నిర్వహించడమెందుకని పలు పార్టీలు, ప్రజలు నిరసన తెలిపగా, చిన్నమునగాల గ్రామంలో మాత్రం గ్రామసభలో ప్రజలు పలు అభ్యంతరాలతో రసాభాసగా జరగ్గా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చేరుకుమల్లి కుటుంబ రావు ఆధ్వర్యంలో ప్రజలతో నిరసన తెలిపి సభను బైకాట్ చేస్తున్నామని తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్గారంటీలతో పాటు ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సంక్షేమ పథకాలతో ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ఎన్నో ఆశతో తమ బాధలు పోతాయనే దూర దృష్టితో గత ప్రభుత్వాన్ని గద్దించి నేడున్న ప్రభుత్వానికి అధికారమిచ్చి అందలమెక్కిస్తే, అది తీరా చుస్తే పేదలకు కొసరు వేసినట్లు కొద్ది మందిని ఎంపిక చేసి, మిగతా వారికి మొండి చేయి చూపించినట్లు చేయడం, మరోవైపు పలుకుబడి ఉన్న వారికే పథకాలు పట్టం కట్టారని, నిజమైన అర్హులకు కొసరు మాత్రమే వడ్డారని, అధికారులు తెలిపిన ఆ కొద్దిమంది లిస్టులో కూడ కొందరికి ఇంటి పేర్లు భర్త పేర్లు కూడా లేకపోవడం అధికారుల పనితీరు ఏమాత్రం ఉందో స్పష్టంగా తెలుస్తుందని, ఎకరాలకు ఎకరాలకు పొలాలు ఉన్నవారికి కూడా అర్హుల జాబితాలో పేర్లు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వాన్ని దయబట్టి, ఇటువంటి నియంతృత్వ పోకడలను ప్రజలు సహించరని ఇకనైనా ప్రభుత్వం మేలుకొని అర్హులందరకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వ పెద్దలు, అధికారులు నాయకులు చొరవ తీసుకోవాలని సూచించి నిరసన తెలిపారు.

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

## తుమ్మూరు గ్రామసభలో డాక్టర్ మట్ట, ఆర్డీవో...

సత్తుపల్లి జనవరి 21 ప్రభాత వా ర్త

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామాలలోని గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ కల్లూరు ఆర్డీవో యల్ రాజేందర్ గౌడ్ ప్రజలను కోరారు. సత్తుపల్లి మండలంలో మంగళవారం తుమ్మూరు గంగారం కిష్టారం బేతుపల్లి బుగ్గపాడు కాకర్లపల్లి సదాశివుని పాలెం సిద్ధారం గ్రామ పంచాయతీలలో గ్రామసభ లువిజయవంతంగా జరిగాయి. తుమ్మూరు గ్రామంలో జరిగిన గ్రామ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కాగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ తో పాటు కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ లుహాజరై ప్రభుత్వం ఈనెల 26 నుంచి ప్రారంభించనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, లాంటి ఇందిరమ్మపథకాలు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయటానికి ఈ గ్రామ సభలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని వారన్నారు. ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా పైన తెలిపిన పథకాలు పట్టణ, గ్రామాల్లో, నివసిస్తున్న నిరుపేదలైనటువంటి పేదలను ఎంపిక చేసి ఈ పథకాలను వారికి





ప్రభుత్వం అందజేస్తుందని వారన్నారు. గతంలో ఈ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఈ గ్రామ సభల ద్వారా అర్హులైనటువంటి వారందరినీ ఎంపిక చేయటం జరుగుతుందని గతంలో ఈ పథకాలకు దరఖాస్తు చేసుకో లేనటువంటి వారు ఈ గ్రామ సభల ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని పేదలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మట్ట దయానందు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ కోరుతున్నారు. గ్రామ సభలో నిర్వహించే అధికారులు కూడా అయ్యా గ్రామాల్లోని అర్హులైన వారు కొత్తగా దరఖాస్తు చేసుకునే వారి దగ్గర నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలని డాక్టర్ మట్ట ఆర్డీవో రాజేంద్ర గౌడ్ లు కోరుతున్నారు. ఏఎంసీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు తోపాటు ప్రత్యేక అధికారులైన గ్రామసభలను ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఎం పి ఓ టి కృష్ణ వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు ఆర్ అండ్ బి జేఈ నాగేశ్వరరావు ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎన్ కనకదుర్గ నీటిపారుదల శాఖ ఏఈలు లక్ష్మీనారాయణ మల్లికార్జున్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీధర్ లా తోపాటు ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాలక్ష్మి ఆ శాఖ టీచర్లు ఆయ గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎస్ కే యాకూబ్ ఎస్ రాజగోపాల్ కృష్ణ ఎం వెంకటరమణ కె.వి జోగారావు నవీన్ వి రామకృష్ణ బి లక్ష్మీ శిరీష ల్లతోపాటు కాంగ్రెస్ నాయకుడు చల్లగుండ్ల నరసింహారావు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య సొసైటీ ఉపాధ్యక్షులు గాదే చెన్నారావు తదితరులు హాజరు కాగా మున్సిపాలిటలోని ఒకటి రెండు మూడు నాలుగు ఐదు 15 16 17 వార్డులలో గ్రామ సభలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రవిబాబు గ్రామ సభల లను పర్యవేక్షించారు. ఈ సభలకు మున్సిపల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి కౌన్సిలర్స్ దూది పాల రాంబాబు గ్రాండ్ మోలాలి కాంగ్రెస్ నాయకులు కమల భాష అధికారులు అనధికారులు హాజరైన వారిలో ఉన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## జేవియర్ కిష్టారం ఓసీలలో బ్లాస్టింగ్ పై అవగాహ న పరీక్ష

సత్తుపల్లి జనవరి 21 ప్రభాతవార్త



ఓసి లలోబ్లాస్టింగ్ సంబంధిత అంశాలపై ఓవర్ మేన్ లకు బిఎండిట్రక్ డ్రైవర్స్ కు, వ్యాన్ డ్రైవర్స్ కు, ఎక్స్ప్లోజివ్ క్యారియర్స్ కు, బ్లాస్టింగ్ అంశాలపై అవగాహన పెంచే విధంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా రక్షణాధికారి ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జేవిఆర్ ఓసి కిష్టారం ఓసిలో వృత్తిపై శిక్షణ అవగాహన మంగళవారం నిర్వహించడం జరి గింది. బ్లాస్టింగ్ పై వృత్తి నైపుణ్యం పై మరియు నాలెడ్జి పెంపొందించేందుకు ఈ టెస్టు నిర్వహించారు. ఇందులో 19 మంది ఓవర్ మాన్ టెక్నికల్ పర్సనల్ మరియు 125 మంది ఎక్స్ప్రెజ్ క్యారియర్స్ యాక్టివ్గా పాల్గొన్నారు. వీరిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి బహుమతులు అందచేయటం జరుగుతుం ఉందనిఈ సందర్భంగా ఏరియా రక్షణ అధికారి వెంకటేశ్వరావు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి తో పాటు జె.వి.ఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు ఎంవి నరసింహారావు అడిషనల్ మేనేజర్ గోవింద్, సేఫ్టీ ఆఫీసర్ రమాకాంత్, డివైస్ ఎస్ఈ సూర్యప్రకాష్ మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాంఘీక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షలో పినపాక విద్యార్థికి నాల్గవ ర్యాంక్

తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త





మండల పరిధిలోని పినపాక జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన షేక్ ఆసిఫ్ సాంఘీక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 83 మార్కులు సాధించి 4వ స్థానంలో నిలిచారు. 83 మార్కులతో రాష్ట్రంలోనే నాల్గవ స్థానంలో నిలవడం పట్ల సెక్రటేరియట్ డైరెక్టర్ తెలంగాణ చేతుల మీదుగా అవార్డు అందుకుని పినపాక ప్రతిష్ఠను రాష్ట్ర స్థాయిలో ఇనుమడింపజేశారు. మంగళవారం హైద్రాబాద్‌లోని హయత్‌నగర్‌లో ఎస్సీఎస్ గార్డెన్ నందు తెలంగాణ స్టేట్ సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫ్‌ను హెచ్‌ఎం సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు శీలం శ్రీనివాసరెడ్డి, నున్నా శ్రీనివాసరావు అభినందించారు.

## జిల్లా స్థాయి షెటిల్ టోర్నమెంట్‌లో బాలాజీకు ద్వితీయ స్థానం



తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త

2024-2025 సంవత్సరానికి సంబంధించి జిల్లా పోలీస్ స్పోర్ట్ మీట్ ఆధ్వర్యంలో ఈ నెల 18నుండి 21 వరకు జరిగిన క్రీడల్లో తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వరిస్తున్న బానోతు బాలాజీ షెటిల్ టోర్నమెంట్‌లో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడంతో పోలీస్ కమీషనర్ సునిల్ దత్ చేతుల మీదుగా షీల్డ్ అందుకున్నారు. బాలాజీ షెటిల్ టోర్నమెంట్‌లో ప్రత్యర్థిపై నువ్వా.. నేనా... అన్నట్లు ఆడి ఫైనల్‌లో స్వల్ప తేడాతో ద్వితీయ స్థానం పొందారు. బాలాజీ మొదటి నుంచి షెటిల్‌పై ఆశక్తి కనబరిచే వారు. బాలాజీను ఏసిపి ఎంఎ. రెహమాన్, సిఐ సాగర్, ఎస్సై బి. కొండలరావు, జర్నలీస్ట్ ఎండి. బహదూర్, మాజీ వీడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి అభినందించారు.

## కల్లంలో మిర్చి చోరీ

తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త



తల్లాడలోని కేతినేని ధియేటర్ నుంచి అన్నారుగూడెం వెళ్ళే ప్రధాన రహదారి పక్కనే ఉన్న రైతు దగ్గుల శ్రీనివాసరెడ్డికి మిర్చి తోట కల్లంలో ఆరబెట్టిన మిర్చిను దొంగలు దాదాపు క్వింటా వరకు చోరికి పాల్పడ్డారు. గత నాలుగు రోజుల క్రితం కూలీలతో మిర్చిని కోసి తోట పక్కనే కల్లాల్లో ఆరబోశారు. దీంతో నిత్యం రద్దీగా ఉండే రహదారి పక్కనే దొంగలు రాత్రి సమయంలో ఐదు బస్తాల మిర్చిను ఎత్తుకెళ్ళారు. తెల్లవారుజామున కల్లం వద్దకు వెళ్ళి చూడగా మిర్చి చోరికి గురైనట్లు గుర్తించి స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నిఘా పెంచుతాం.: కల్లాల్లో ఉన్న మిర్చి చోరికు గురైన విషయమై ఎస్సై బి. కొండలరావు మాట్లాడుతూ రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ చేస్తామని, ఆ రూట్లో సీసీ కెమెరాలుంటే పరిశీలిస్తామని, అనుమానితులు ఎవరైనా ఉంటే సమాచారం ఇవ్వాలని కోరారు.

## గందరగోళంగా లబ్దిదారుల ఎంపిక గ్రామ సభలు

అశ్వారావుపేట రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న పథకాల అమలుకై చేపట్టిన లబ్దిదారుల ఎంపిక గ్రామ సభలు గందరగోళంగా మారాయి. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ గ్రామసభల్లో మొదటిరోజు మండలంలోని గుర్రాలచెరువు, అల్లిగూడెం, దిబ్బగూడెం, జమ్మిగూడెం, కేశప్పగూడెం, మద్దికొండ, మొద్దులమడ, వేదాంతపురం గ్రామ పంచాయతీల్లో జరిగాయి. ఈ గ్రామసభల్లో పలుచోట్ల అధికారులను ప్రజలు నిలదీయడం జరిగింది. అధికారులు చదివి వినిపించిన లిస్టుల్లో మా పేర్లు ఎందుకు లేవని ఆందోళన చేశారు. దీంతో కొన్నిచోట్ల పోలీస్ పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించారు అధికారులు. ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అర్హులైనవారికి కాకుండా అనర్హులకు ఇస్తున్నారని గ్రామ సభల్లో ఆవేదన వ్యక్తం చేశారు. పేర్లు ఎవరివైనా లిస్టులో రాకుంటే మరలా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. ఈ పరిణామాల మధ్య గందరగోళ పరిస్థితుల్లో గ్రామ సభలు మొదటి రోజు ముగిసాయి.

## మండలంలో గ్రామసభలకు విశేష స్పందన



పెనుబల్లి, జనవరి 21, ప్రభాతవార్త

పెనుబల్లి మండలంలో మొదటి రోజు మంగళవారం జరిగిన గ్రామసభలలో ఒకటి రెండు చోట్ల గందరగోళం నెలకొంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా పథకాల అమలుకై మంగళవారం నుండి మూడు రోజులు పాటు గ్రామ సభలు జరగనున్నాయి. మొదటి రోజు ప్రజల నుండి దరఖాస్తులు పోటెత్తాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు అమలుకు సర్వే ఆన్‌లైన్ ద్వారా అందిన దరఖాస్తులు గ్రామ సభలు నిర్వహించి అర్హులైన అభ్యర్థుల జాబితా, జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. పెనుబల్లి మండలంలో మొదటి రోజు ఉదయం అడవిమల్లేల, గణేష్‌పాడు, గంగదేవిపాడు, గౌరారం, చింతగూడెం, చౌడారం, ఎడ్ల బంజర్, కందిమళ్ళ వారి బంజర, తుమ్మలపల్లి గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఆయా గ్రామపంచాయితీలలో రైతు వేదికల వద్ద గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించి నివేదికలను పొందుపరిచారు. నాలుగు పథకాలలో అర్హులైన అభ్యర్ధుల పేర్లు నమోదు కాలేదని, అనర్హుల పేర్లు జాబితాలో దర్శనం ఇస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు సర్వేను సక్రమంగా నిర్వహించలేదని, సర్వేలలో అవకతవకలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నా యి. మొదటిరోజు గౌరారం, అడవిమల్లేల గ్రామ సభలు ముగిశాకి.

## టిబి రహిత సమాజానికై కృషి

అశ్వారావుపేట రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:

వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వంద రోజుల టిబి నిక్షయ్ శివర్ ప్రోగ్రామ్‌లో భాగంగా అశ్వారావుపేట సబ్ సెంటర్‌లో టిబి వ్యాధిపై గ్రామస్థులకు మంగళవారం అవగాహన కల్పించారు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రామ్‌దాస్ మాట్లాడుతూ టిబి రహిత సమాజానికై ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. టిబి లక్షణాలు ఉంటే వెంటనే మందులు వాడాలని అందుకు ప్రభుత్వం వైద్యశాలల్లో మందులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మంచి ఆరోగ్యం కోసం మంచి పోషకాహారంతో పాటు పరిసరాల పరిశుభ్రతతో సాధ్యమౌతుందని అన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..

### గట్టుసింగారం, నర్సింహులగూడెం గ్రామసభలు



*కూసుమంచి, జనవరి 21 (ప్రభాతవార్త) :*

ఇప్పటివరకు ప్రకటించిన జాబితా ప్రాథమికమైనదేనని, గ్రామసభల అనంతరం ప్రకటించే జాబితా తుది జాబితా అని కూసుమంచి మండల ప్రత్యేకాధికారి శ్రీలత, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం గట్టుసింగారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆమె పంచాయతీ ప్రత్యేకాధికారి వాణితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎవ్వరూ ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు.

### నర్సింహులగూడెంలో పాల్గొన్న ఎంపీవో..

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే తమబాధ్యత అని ఎంపీవో రాంచందర్‌రావు అన్నారు. మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎస్ యాకూబ్‌పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ఆధారంగా అర్హులను ఎంపిక




చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో అనర్హులు ఎవరైనా జాబితాలో ఉంటే దాపరికం లేకుండా గ్రామస్తుల సమక్షంలోనే వారి వివరాలు తెలియజేయాలని కోరారు. ఇప్పుడు ప్రకటించే జాబితా తుది జాబితా కాదని, ఇప్పటికీ ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకుంటే వెంటనే గ్రామసభలో దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తు పరిశీలించి అర్హులైతే వెంటనే నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత ఉంటుందని తెలిఎపారు. గ్రామస్తులు తాము ఆందోళన చెందనవసరం లేదని ఇది కేవలం ప్రాథమిక జాబితాయేనని, తుది జాబితా కాదని తెలిపారు. గ్రామస్తులంతా అభిప్రాయం వ్యక్తం చేసిన తరువాతనే అర్హులైన వారినే ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. గ్రామసభలలోనే కాకుండా తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో ప్రజాపాలన సహాయకేంద్రాలు ఏర్పాటు చేశామని అక్కడ దరఖాస్తు సమర్పించినా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశం జనవరి 24వరకు ప్రభుత్వ కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవోతో పాటు పంచాయతీ కార్యదర్శి ఎస్కే యాకూబ్‌పాషా, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఏఈవో పీ ప్రియాంక, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఆరోగ్య అంశాలపై అవగాహన

*కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయ్ ఆధ్వర్యంలో పోలూరి రాము జానపద కళాబృందం కామేపల్లి మండలం పొన్నెకల్లు,బర్లగూడెం గ్రామాల్లో మంగళవారం ఆరోగ్య అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.పల్లె సుద్దుల ఆట, పాటల ద్వారా ఆరోగ్య అంశాలపైన అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాతా శిశు మరణాలు, పిల్లలకు టీకాలు, సీజనల్ వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులు, టీబీ, షుగర్, బీపీ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ప్రజలకు కల్పించారు.ఆయా కార్యక్రమాలను మాస్ మీడియా అధికారి సాంబశివరెడ్డి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు తులసి, రూపమ్మ, ఆశా వర్కర్ విజయ, బర్లగూడెం ఏఎన్ఎం నాగేంద్ర, ఆశా వర్కర్లు, కళాకారులు పోలూరి రాము, కొచ్చర్ల గురవయ్య, ఊట్కూర్ రాంబాబు, కాలంగి లలిత, కుక్కల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చెరువుమాధారం మోడల్ సోలార్ విలేజ్‌గా ఏర్పాటు



*నేలకొండపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:*

చెరువుమాధారం గ్రామ పరిధిని మోడల్ సోలార్ విలేజ్‌గా తీర్చిదిద్దనున్నట్లు టిజిఎన్‌పిడిసిఎల్ జిల్లా ఎస్ఈ సురేందర్ వెల్లడించారు. చెరువుమాధారం గ్రామంను సోలార్ విద్యుత్ ప్లాంట్ పైలట్ ప్రాజెక్ట్‌కు ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. మంగళవారం చెరువుమాధారం గ్రామం నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్ఈ సురేందర్ మాట్లాడుతూ చెరువుమాధారం గ్రామంలో ఉన్న 1500 సర్వీస్‌లకు మరో 600 వ్యవసాయ సర్వీస్‌లకు ఉచితంగా సోలార్ విద్యుత్‌ను అందించేందుకు ప్రణాళికలు తయారు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ నెల 22వ తేదీ నుంచి చెరువుమాధారం గ్రామంలో 10 ప్రత్యేక బృందాలతో సర్వే చేయించనున్నట్లు ఆయన చెప్పారు. ఆధార్‌కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం, కరెంట్ బిల్లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నెంబర్‌లను అందించాలని ఆయన చెప్పారు. వారం రోజులలో సర్వేను పూర్తి చేయనున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్‌ను వినియోగించుకోవడంతో పాటు మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి ప్రతి యూనిట్‌కు రూ.5లు చొప్పున చెల్లించనున్నట్లు ఆయన చెప్పారు. దీని వలన ప్రజలు ఆర్థికంగా ప్రయోజనం పొందుతారని ఆయన చెప్పారు. చెరువుమాధారం (పాలేరు), సిరిపురం (మధిర,ఖమ్మం, రఘునాథపాలెం), శ్రీరామగిరి (వైరా) నియోజకవర్గాలలో సర్వే చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఈ చింతమళ్ళ నాగేశ్వరరావు, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ శ్రీధర్, ఏడిఈ కోక్యానాయక్, నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కే.రామారావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ పగడంతో చెరువుల తలపిస్తున్న రోడ్డు

*ఖమ్మం రూరల్ ప్రభాతవార్త*



మండలం కోదాడ క్రాస్ రోడ్ రమేష్ దాబా సమీపంలో మంగళవారం మిషన్ భగీరథ పైపు పగడంతో పైపునుండి నీళ్లు ఉప్పొంగి బయటకు వచ్చి హైవే రోడ్డు చెరువును తలపిస్తుంది. హైవే రోడ్డు వెడల్పులో భాగంగా సదరు కాంట్రాక్టర్ జెసిబి తో రోడ్డును తవ్విస్తుండగా పైప్ పగిలిందని అక్కడ ఉన్న షాప్ ల వారు వాహనదారులు అంటున్నారు. మిషన్ భగీరథ పైపు ఉందని తెలిసి కూడా నిర్లక్ష్యంగా పనిచేయడం వల్లనే పైపు పగిలిందని ఆరోపణ లేకపోలేదు

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*



గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అ ది కా ం ల ఎ ం ఆదేశించారు.మాగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రిపబ్లిక్ డే వేడుకలకు సంబంధించి సమావేశం లో మాట్లాడుతూ.... ప్రగతి మైదానంలో అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్టేజి ఏర్పాట్లు తో పాటు విద్యా శాఖ ద్వారా కల్చరల్ ప్రోగ్రామ్స్ నిరంతర విద్యుత్ తో పాటు త్రాగునీరు, సౌండ్ ప్రూఫ్ జనరేటర్ ను అందుబాటులో ఉంచాలని అదేవిదంగా బారికేటింగ్ పటిష్టంగా చేపట్టాలని అలాగే ఎంట్రీ, ఎగ్జిట్ గేట్స్ వద్ద వచ్చే అతిథులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పిల్లల సంస్కృతిక ప్రదర్శనలు, పోలీస్ గౌరవందనం సమయాపాలన ఉండాలని సూచించారు. అదేవిదంగా అంబులెన్సు, అగ్నిమాపాక సిబ్బంది అందుబాటులో ఉండాలని, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## లబ్దిదారులు రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తు చేసుకోండి





*నేలకొండపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:*

అర్హులైన రేషన్‌కార్డుల లబ్దిదారులు ధరఖాస్తులు చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం ఏర్పాటు చేసిన గ్రామసభలు మంగళవారం ఆచార్లగూడెం, చెన్నారం, అమ్మగూడెం, మూటాపురం, బుద్దారం, గువ్వలగూడెం, అనాసాగరం, అజయ్‌తండా, బైరవునిపల్లి, కొత్తకొత్తూరు, నాచేపల్లి, కట్టుకాచారం, కొంగర గ్రామాలలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల గురించి గ్రామసభలలో అధికారులు వివరించి చెప్పారు. అర్హుల జాబితాను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామసభల ప్రత్యేకాధికారులు ఎంపిడివో యం.యర్రయ్య, ఎంపివో శివ, మండల వ్యవసాయశాఖ అధికారి యం.రాధ, ఎన్ఎస్‌పి డిఈ మన్మధరావు, డిప్యూటి తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, అధికారులు షేక్.ఖలీల్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎస్.రామకృష్ణ, ఎన్.రవి, హరికృష్ణ, వీరభద్రం, నవ్యశ్రీ, టి.హరీష్‌రావు, నాగస్వరేప్‌రెడ్డి, యం.వెంకటేశ్వర్లు, జి.రవి, బాబూరావు, కిశోర్, రాంబాబు, ఏఇవో దుర్గాభవని, నవీన్, శిరీష, సాయినిఖిల, శశిరేఖ, ఈశ్వరీ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హస్పిటల్స్‌లో అన్ని రకాల మందులు సిద్ధం



*నేలకొండపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:*

జిల్లా లోని ప్రభుత్వ హస్పిటల్‌కు వచ్చే రోగులకు అవసరమైన 568 రకాల మందులను ఎప్పుడు హస్పిటల్‌లో సిద్దంగా ఉంటాయని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి (డిఎంఅండ్‌హెచ్‌వో) బి.కళావతిబాయి వెల్లడించారు. ప్రభుత్వ హస్పిటల్స్‌లో సాధారణ ప్రసవాల సంఖ్యను మరింతగా పెంచాలని ఆమె చెప్పారు. మంగళవారం బోదులబండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. హస్పిటల్ లోని రికార్డులను ఆమె పరిశీలించారు. హస్పిటల్ సిబ్బందికి ఆమె పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌వో బి.కళావతిబాయి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం 100 రకాల మందులను స్టాక్ ఉంచినట్లు ఆమె చెప్పారు. అందరికి ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వ హస్పిటల్ వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ అధికారి దుర్గ, బోదులబండ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎస్.గీత, సిబ్బంది పాల్గొన్నారు.

## టేకులతండా పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ అధికారులు

*కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:*

ఐటీడీఏ ఖమ్మం పిఎంఆర్‌సీ ఎసిఎంవో ఎల్.రాములు, ఎస్సీ ఆర్‌సి బి.బాలటేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు రిజిస్టర్‌లను వారు తనిఖీ చేశారు.తరగతుల వారీగా విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు.పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

# పోలీసింగ్ సవాళ్లనుఛాలెంజ్‌గా ఎదుర్కోవాలి

**మారుతున్న పరిస్థితుల్లో మెరుగైన సేవలు అందించాలి**

**సిబ్బందికి మానసిక దృఢత్వం చాలా కీలకం**

**పండగ వాతావరణం ముగిసిన క్రీడలు**



క్రైమ్ ఖమ్మం జనవరి 21 ప్రభాతవార్త : మారుతున్న పరిస్థితుల నేపద్యంలో పోలీసింగ్



అనేది సవాళ్లతో కూడుకుందని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు ఖమ్మం పోలీస్ పరేడు మైదానంలో మూడు రోజుల నుంచి జరుగుతున్న జిల్లా స్థాయి క్రీడలు మంగళ రాత్రి ముగిసాయి ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే శారీరక ఆరోగ్యం ఎంతో అవసరం అన్నారు ప్రతి ఒక్కరు మానసిక దృఢత్వం కలిగి ఉండడం పోలీస్ సిబ్బందికి చాలా కీలకమన్నారు పోలీస్ ఫోర్స్ అండ్ గేమ్స్ మీట్ 20 25 పండగ వాతావరణం కొనసాగిందని పేర్కొన్నారు పోలీసులకు మానసిక ఒత్తిడి తగ్గించి వారిలో క్రీడా స్ఫూర్తిని కల్పించేందుకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించినట్లు తెలిపారు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 20 25 ముగింపు సందర్భంగా పోలీస్ క్రీడాకారుల నుంచి గౌరవ వందన స్వీకరించారు క్రీడల పోటీల్లో కోలాహాలంగా ఉత్సాహంగా పాల్గొన్న వారు

ఫైనల్ మ్యాచ్ 100 మీటర్ల పరుగు పం దెం విభాగంలో వైరా వర్సెస్ ఖమ్మం రూరల్ డివిజన్ల ాగ పోటీలను పోటీలను ఆసక్తిగా తిలకించారు ాగూర్ ఫైనల్ లో ఖమ్మం రూరల్ విజయం సాధించగా ఖమ్మం టౌన్ వైరా కల్లూరు ఖమ్మం రూరల్ డివిజన్లో ఆర్మీ రిజర్వ్ ట్రాఫిక్ నుంచి ఎంత స్ఫూర్తితో విజయకేత్నన ఎగురవేశారు అనంతరం స్పోర్ట్స్ మీట్స్ కు ప్రత్యేకత సూచించే పోలీస్ క్రీడా పదాన్ని పోలీస్ కమిషనర్ కు క్రీడాకారులు అందించారు గా సి ఏ ఆర్ కానిస్టేబుల్ పి గణేష్ మహిళా కానిస్టేబుల్ ఎల్ భవాని గెలిచారు ఓవరాల్ ఛాంపియన్ గా సిటీ ఆర్మీ రిజర్వ్ జట్టు నిలిచింది స్పోర్ట్స్ మీట్లో విజేతలుగా నిలిచిన విజేతలకు జట్లకు ట్రోఫీలు క్రీడల విజయవంతంగా నిర్వహించడం లో కీలకంగా వ్యవహరించిన వారికి మెడల్స్



మెమెంటోళ్లు అంద జెసి అధికారులు కమిషనర్ అభినందించారు ఈ క్రీడల్లో కాబట్టి వాలీబా బాల్ టగఫ్ వార్ క్రికెట్ షటిల్ బ్యాడ్మింటన్ షార్ట్ పుట్ రన్నింగ్ పోటీలు నిర్వహించారు మహిళా పోలీసులు కూడా ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలో నరేష్ కుమార్ ప్రసాదరావు ఏ ఆర్అదరపు డీసీపీలు కుమార్ స్వామి విజయబాబు శిక్షణ ఐపీఎస్ రుత్విక్ సాయి కమీషనర్ పరిధిలోని ఏసీబీలో ఎస్పీ రమణమూర్తి తిరుపతిరెడ్డి రెహమాన్ సాంబరాజు ఫణిందర్ రవి వెంకటేష్ సర్వర్ నరసయ్య సుశీల్ తదితరులు పాల్గొన్నారు



# మంచిని గుర్తిద్దాం మళ్లీ గెలిపిద్దాం

**కార్మికుల భరోసా టిఎన్‌టియుసి బాధ్యత**

**ఎన్నికల కార్యాలయం ప్రారంభం**

**టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు**

**టిఎన్టియుసి అధ్యక్షులు హరిప్రసాద్**

సారపాక/ బూర్గంపహాడ్ ,జనవరి 21,ప్రభాతవార్త:

ఈనెల 31వ తేదీన ఐటీసీలో జరగనున్న గుర్తిం పు కార్మిక సంఘం ఎన్నికల్లో టిఎన్టీయుసి గెలుపుతోనే కార్మికులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, మంచిని గుర్తిద్దాం మళ్లీ గెలిపిద్దాం అని టిఎన్టియూసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని సారపాకలోని ఈస్ట్ గేట్ ఎదురుగా టిఎన్టియూసి ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఐటిసి టిఎన్డీయూసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ అధ్యక్షత ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ




31 న జరిగే ఎన్నికల్లో టీఎన్టీ యూసి ఓట్లు వేసి కార్మికుల ఉజ్వల భవిష్యత్తు కు శ్రీకారం చుట్టాలని ఆయన పేర్కొన్నారు. కా ర్మికులను మోసం చేసేందుకు తప్పుడు ప్రచారా లతో ఐఎన్టీయూసీ నాయకులు కార్మికుల ఇండ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆయన విమ ర్శించారు. గతంలో జరిగిన అనేక ఒప్పందాల్లో ఐఎన్టీయూసీ నాయకులు యాజమాన్యానికి తొత్తులుగా మారి కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన అన్నారు. మరొకసారి మోసం చేసేందుకు ఐఎన్టిఈసి అనేక ప్రలోభాల గురి చేసేందుకు ముందుకు వెళుతుందని, కార్మికు లందరూ ఈ విషయాన్ని గ్రహించి వారి ఎత్తుల ను చిత్తు చేయాలని ఆయన అన్నారు. టిఎన్టి యుసి, మిత్రపక్షాల గెలుపుతోనే కార్మికుల సం క్షేమం, ఉద్యోగ భద్రత సాధ్యమవుతుందని ఆయన అన్నారు. 13 వేతన ఒప్పందంలో కార్మి కులకు అన్ని రకాలుగా న్యాయం చేసిన ఘనత టి.ఎన్.టి.యూ.సికి దక్కిందని ఆయన అన్నా రు. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టో విడు దల చేశారు. ఈ సభలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమాచినేని రత్నాకర్ మా ట్లాడుతూ ఐటీసీలో టిఎన్టియుసి తప్పకుండా విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. అనంతరం హరిప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల భరోసా టిఎన్టియుసి బాధ్యతని పేర్కొన్నారు. మంచి వేతన ఒప్పందం తోపాటు కార్మిక కుటుంబాల భవిష్యత్తు బాగుండాలంటే మరోసారి టిఎన్టియుసిని గెలిపించాలని కోరారు .ఈ సభలో బూర్గం పహాడ్,రెడ్డిపాలెం మాజీ సర్పం చులు సిరిపురపు స్వప్న, భూక్యా శ్రావణి, టిఎ న్టియుసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గల్లా నాగభూ షయ్య, పినపాక నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వట్టం నారాయణ దొర, మహబూబాబాద్ పార్ల మెంటరీ తెలుగుదేశం పార్టీ నాయకులు కంభం పాటి సురేష్, కొడాలి శ్రీనివాస సన్, మిత్రపక్షాల ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, టిఎన్టీ యూసి అనుబంధ ఏ/ బై 28 కాంట్రాక్ట్ అధ్య క్షులు అత్తే నరేంద్ర, టిడిపి బూర్గంపాడు మండ లం అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, కంచే టి వెంకటేశ్వరరావు, కాకర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

**గ్రామ సభల వద్ద పోలీసుల పహారా**

**ప్రత్యేక అధికారుల సమక్షంలో దరఖాస్తులు**

**శాంతి భద్రతలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమీక్ష**

క్రైమ్ ఖమ్మం జనవరి 21 ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల గ్రామసభలుతొలి రోజు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు గ్రామసభల్లో ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా విస్తృతబందోబస్తును నియమించారు ప్రతి గ్రామ సభ వద్ద పోలీసుల్ని ఏర్పాటు చేసి అధికారులకు లబ్ధిదారులకు సమన్వయం చేస్తూ సభలు నిర్వహించారు ఈ సందర్భంగా పోలీసుల బందోబస్తు ఏర్పాట్లు స్వయంగా కమిషనర్ తనిఖీలు చేశారు పోలీస్ కమిషనరేట్ నుండి మొదలుకొని గ్రామాల బాట పట్టి గ్రామాల్లో జరుగుతున్న లబ్ధిదారులఎంపిక తీరు తెన్నులను పరిశీలించారు ప్రతి గ్రామ సభను సందర్శించిన ఆయన క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన అనంతరం గ్రామసభల ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఏదైనా సమస్యలకు ఇబ్బందులు కలిగినప్పుడు వెంటనే హాజరుకావాలని అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు మంచుకొండ నాగులవంచ మద్దులపల్లి గ్రామాలకు వెళ్లిన సందర్భంలో స్థానిక పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్లు సెక్టార్ పోలీస్ ఆఫీసర్లతో స్వయంగా మాట్లాడారు అనంతరం కమిషనర్ మంచుకొండ గ్రామసభకు హాజరైరిజిస్టర్ లో సంతకం కూడా చేశారు అక్కడ లబ్ధిదారులకు ఏర్పాటుచేసిన టెంట్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు ఏర్పాట్లు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు మార్గ మధ్యలో తిరుగు వెళ్లే క్రమంలో గ్రామసభలు ఎలా జరుగుతున్నాయని ఆరా తీశారు మొత్తం తొలి రోజు ప్రశాంతంగా గ్రామసభలు ముగియడంతో అధికారులు పోలీస్ యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది.



సబ్‌ఎడిటర్లు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు అనుభవం కలిగిన
సబ్‌ఎడిటర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# మున్సిపాలిటీలో పరిధిలో గ్రామాల్లో గ్రామసభలు ప్రారంభం

## అర్హత ఉన్నా పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తుల స్వీకరణ గ్రామసభల్లో జాబితా ప్రదర్శన, 26న పథకాల ప్రారంభం





**వైరా, జనవరి21,(ప్రభాతవార్త):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1 నుండి 7 వార్డుల్లో గ్రామసభలు నేటి నుండి ప్రారంభమయ్యాయి. 24 దాకా నిర్వహించి నాలుగు పథకాల కోసం అర్హులను గుర్తిస్తారని కమీషనర్ వేణు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ తెలిపారు. 1వ వార్డు బాలయేసు ప్రాంగణంలో ఐదో వార్డు సాయిబాబా మందిరంలో ఆరో వార్డు, ఏడో వార్డు బ్రాహ్మణపల్లి సిరి స్కూల్‌లో జరిగిన



గ్రామసభల్లో వారునడ ఆఫీసర్లు ఐ.భాస్కర్, పద్మ, ప్రదీప్, లక్ష్మి, షేక్ భాషాసాహెబ్, పి.నర్సింహారావు, కౌన్సిలర్లు మరికంటి దేడికుమారి, మాదినేని సునీత, లగడపాటి లక్ష్మీరాజ్యం, ఫణితి ఉష ఆధ్వరనయంలో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఆయా గ్రామసభల్లో రేషన్‌కార్డులు, ఇళ్ళ స్థలాలు, లిస్టులో పేరు లేని వారు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. 4 ప్రతిష్టాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు మంగళవారం నుంచి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించనున్నారు. అనంతరం ఈ పథకాలను 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది. ప్రజాపాలన దరఖాస్తులు, గతంలో మీ సేవా కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల




సమాచారం ఆధారంగా లబ్దిదారుల తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. దాని ఆధారంగా ఆయా కుటుంబాల ద్వారా సమగ్ర సమాచారం రాబట్టారు. ఇప్పటికే గ్రామపంచాయతీల్లో కార్యదర్శులు సమక్షంలో వివిధ శాఖల అధికారులు, ఎంపిడివోల సహకారంతో సర్వే నిర్వహించారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడించారు. అక్కడ వచ్చే అభ్యంతరాలు అభ్యర్ధనలను ఆధారంగా చేసుకొని తుది అర్హుల జాబితాను సిద్ధం చేశారు. సాగుకు యోగ్యమైన భూమికి ఎకరాకు ఏడాదికి రైతుభరోసా క్రింద రూ.12వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద భూమి లేని ఉపాధి కూలీలకు రూ.12వేలు రెండు విడతల్లో అందించనున్నారు. నిరుడు కనీసం 20 రోజులపాటు ఉపాధిహామీ పనులు చేసిన వారికే ఇందిరమ్మ భరోసా పథకం వర్తించనుంది. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు ఇందిరమ్మ ఇళ్ళు అందనున్నాయి. ప్రజాపాలన కులగణత సర్వేతో పాటు 2014 నుంచి ఇప్పటివరకు కొత్త రేషన్‌కార్డుల కోసం మీసేవ ద్వారా సమర్పించిన దరఖాస్తులను సాంకేతిక సమాచారం ద్వారా అర్హులను గుర్తించారు. వాటి ఆధారంగా ఆ కుటుంబాల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. గ్రామ, వార్డు సభల్లో ఆమోదం తర్వాత కొత్త కార్డుల జారీకి చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా సర్వేలో పేర్లు రానివారు తిరిగి గ్రామసభల్లో దరఖాస్తులు సమర్పించవచ్చునని కమీషనర్ వేణు అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికి అందుతాయని ప్రజలకు వారు భరోసా కల్పిస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో ఎంపిడివో ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో జరిగిన వార్డు సభల్లో గ్రామసభ ప్రత్యేక అధికారి ఇటుకల భాస్కర్, మున్సిపాల్ శాఖ అధికారులు ఇందిరమ్మ వార్డు కమిటీ సభ్యులు ఆయా వార్డుల్లో ఉన్న ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్



**కొత్తగూడెం టౌన్, జనవరి 21 - ప్రభాతవార్త:** జాతీయ పార్టీ ఆదేశానుసారం భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత ప్రధాని గౌరవ నరేంద్ర మోడీ, జాతీయ పార్టీ అధ్యక్షులు జేపీ నడ్డా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా అధ్యక్షులు కె వి రంగాకిరణ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్ మాట్లాడుతూ... స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలలో బాబాసాహెబ్ అంబేద్కర్‌ని, రాజ్యాంగాన్ని గౌరవించిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం భారతీయ జనతా పార్టీ అంటూ అదే విధంగా అంబేద్కర్ గారిని అగౌరపరిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటూ కాంగ్రెస్ పార్టీ దాదాపు 50 నుంచి 55 సంవత్సరాలు పరిపాలించిన అంబేద్కర్ కు ఎటువంటి గుర్తింపు కానీ భారతరత్న ఇవ్వనట్టి కాంగ్రెస్ పార్టీ ఈరోజు మేము అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్‌ని, రాజ్యాంగాన్ని గౌరవించి 1990లో భారతరత్న ఇచ్చి పంచ తీర్థ వంటి అయిదు ప్రదేశాలను గుర్తించి గౌరవించిన పార్టీ కేవలం భారతీయ జనతా పార్టీ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని వివరంగా తెలిపారు. ఈ కార్యక్రామానికి ముఖ్య అతిథిగా సన్నే ఉదయ్ ప్రతాప్ గారు హాజరుఅయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు కోదమసింహం పాండురగాచార్యులు, జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వేంకటేశ్వర్లు, తాళం మనికంఠ, గంధం ప్రసాద్ ,బండారు చందు ,చంద్రరావు, సాయికిరణ్, భోగి కృష్ణ, రాయుడు నాగేశ్వరరావు, శంకర్, బీజేపి నాయకులు హాజరుఅయ్యారు.

# కల్లూరు మండలంలో ప్రారంభమైన గ్రామ సభలు

**కల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త** కల్లూరు మండల వ్యాప్తంగా 31 గ్రామపంచాయితీలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్దిదారులను ఎంపిక చేశారు. మరి కొందరు ప్రజాప్రతినిధులు వారికి నచ్చిన వారికే లబ్ది చేకూర్చేలా గ్రామసభల ద్వారా పథకాల లీస్టలను ప్రవేశపెట్టడంతో అక్కడక్కడ రాజకీయ రభస ఏర్పడింది. డబల్ బెడ్రూం ఉన్న వారికి మరలా





ఇల్లు వచ్చాయని, నాలుగు బిల్డింగ్‌లు ఉన్న వారికి మరొక ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని, మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పనిచేయని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వచ్చిందని, వారికి రేషన్ కార్డులు కొన్ని గ్రామపంచాయితీలలో విరివిగా ఉన్నాయని అంటూ గ్రామసభలలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కల్లూరు ఎంపిఓ సురేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వరం అని అన్నారు. కల్లూరు మండల వ్యాప్తంగా జరిగిన గ్రామసభలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ చంద్రశేఖర్, డిటి బాబ్జి ప్రసాద్, ఎంపిఓ సురేష్‌బాబు, ఎస్సై హరిత, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఇందిరమ్మ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## నిజాలను నిర్భయంగా రాయడం అభినందనీయం...

### - క్యాలెండర్ ఆవిష్కరణలో ఎండీ రజాక్



**రుద్రంపూర్, జనవరి 21 - ప్రభాతవార్త:** నిజాలను నిర్భయంగా రాయడంలో వార్తాపత్రిక ముందంజలో ఉందని ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన చేతుల మీదగా మంగళవారం కొత్తగూడెం ఏరియాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాభిప్రాయాన్ని గ్రహించడంలో వార్తాపత్రిక చురుకైన పాత్ర పోషిస్తుందని అన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చే విధంగా తద్వారా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని ఆ దిశగా వార్తాపత్రిక కృషి అభినందనీయమని అన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలబడుతున్న ఈ పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. మనుగడ హక్కుల పై అవగాహన పెంచి చైతన్య దీప్తిగా నిలుస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.